


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 15-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 288 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఆగస్టు 14ను 'విభజన గాయాల స్మారక దినం'గా

## జరుపుకోవాలి


### ప్రధాని మోదీ ప్రకటన



దిల్లీ: భారత్, పాక్ విభజన సమయంలో ప్రజలు పడిన బాధలను ఎన్నటికీ మర్చిపోలేమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. అందుకే ప్రజల కష్టాలు, త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఇకపై ఆగస్టు 14ను 'విభజన గాయాల స్మారక దినం (Partition Horrors Remembrance Day)'గా జరుపుకొందామని ప్రధాని శనివారం ప్రకటించారు. "విభజన బాధను ఎప్పటికీ మర్చిపోలేం. భారత్, పాక్ విభజనతో లక్షలాది మంది సోదర సోదరీమణులు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. ఆనాడు జరిగిన హింసాత్మక ఘటనల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. వారి సంఘర్షణ, త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఆగస్టు 14ను విభజన గాయాల స్మారక దినంగా జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వివక్ష, శత్రుత్వం, దుర్మార్గం అనే విషాన్ని తొలగించుకోవాల్సిన అవసరం ఉందని ఈ రోజు మనకు పదే పదే గుర్తుచేస్తుంది. అంతేగాక, ఐక్యత, సామాజిక సామరస్యం, మానవ సాధికారతను మరింత బలోపేతం చేస్తుంది" అని మోదీ ట్విటర్ ద్వారా వెల్లడించారు.

## కరోనాపై పోరాటం ఇంకా ముగిసిపోలేదు

### రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్



దిల్లీ: కరోనాపై పోరాటం ఇంకా ముగిసిపోలేదని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. పంద్రాగస్టు వేడుకల నేపథ్యంలో దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. కొవిడ్ సెకండ్ వేవ్‌లో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న భారతీయులందరికీ రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. టోక్యో ఒలింపిక్స్‌లో మన క్రీడాకారుల ప్రతిభను కొనియాడారు. క్రీడల్లో చురుగ్గా పాల్గొనేలా అమ్మాయిల్ని పోత్సహించినట్టు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల్ని ఎన్నటికీ మరచిపోలేమన్నారు. కరోనా ఉధ్ధృతిని తట్టుకొనేందుకు యుద్ధప్రాతి పదికన వైద్య వసతులు కల్పించా మన్నారు. ఫ్రంట్‌లైన్ వర్కర్ల కృషివల్లే కరోనా సెకండ్ వేవ్‌పై పైచేయి సాధించగలుగుతున్నామన్నారు. కరోనా కష్టకాలంలోనూ వ్యవసాయరంగంలో పురోగతి సాధించామన్నారు. కరోనా వల్ల వ్యాపారులు, వలసదారులు తీవ్రంగా ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. ఆయారంగా లకు ఊతమిచ్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోందని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50కోట్లకు పైగా టీకా డోసులు పంపిణీ చేసినట్టు వెల్లడించారు. సులభతర జీవనం, వాణిజ్యంపై ప్రభుత్వం దృష్టిపెట్టిందని రాష్ట్రపతి వివరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు సిద్ధం

విశాఖపట్నం : జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ సిద్ధమైంది. ఆగష్టు 15 ఆదివారం జరగనున్న 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా ఇన్ చార్జి మంత్రి కురసాల కన్నబాబు పాల్గొని ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లా ప్రగతిని సంబంధిం చిన సందేశాన్ని అందిస్తారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రదర్శించే శకటాలు సిద్ధం చేశారు. విశేష సేవలందించిన ఉద్యోగులకు, స్వచంథ సేవా సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందించనున్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి పలు శాఖలకు చెందిన 13 స్టాల్స్ లో లబ్దిదారులకు ఆస్తుల పంపిణీని చేస్తారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రాంగం నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఈ వేడుకలలో జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున, నగర పోలీసు కమీషనరు మనీష్ కుమార్ సిన్హా,

జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

## గీతం 41వ వ్యవస్థాపక దినోత్సవం

### ఎయిమ్స్ డైరక్టర్‌కు గీతం అవార్డు ప్రదానం




సాగర్‌నగర్ : కోవిడ్ నిబంధనల మధ్య గీతం 41వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం న నిరాడంబరంగా నిర్వహించారు. దేశంలో కోవిడ్ వ్యాప్తిని అరికట్టడంలో విశేష కృషి చేస్తున్న ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) డైరక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియాకు గీతం ఫౌండేషన్ అవార్డును గీతం 41వ వ్యస్థాపక దినోత్సవంలో భాగంగా గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ అందజేశారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ.10 లక్షల రూపాయల నగదు బహుమతిని ఈ సందర్భంగా అందించి సన్మానించారు. అవార్డు గ్రహీత, ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా మాట్లాడుతూ కోవిడ్ మహ్మమారి విసిరిన సవాళ్ళను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివిధ వైరస్‌లకు చికిత్స కోసం 180 కి పైగా టీకాలు ప్రయోగ దశలో ఉన్నాయని వెల్లడించారు. దేశంలో కోవిడ్ పరిశోధనల నిమిత్తం ఎయిమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశోధన కమిటిని ఏర్పాటు చేశామని, ఈ కమటి ఇప్పటి వరకు కోవిడ్ పై 100 పరిశోధనా ప్రాజెక్టులను నిధుల కేటాయింపునకు ఎంపిక చేసిందని తెలిపారు. దేశంలోని అన్ని వైద్యాలయాలను, వైద్య నిపుణులను ఒకే తాటిపైకి తీసుకువచ్చి కోవిడ్‌కు వైరస్‌ను సమర్ధంగా ఎదుర్కొన్నామని ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో విశేష సేవలు అందించినందుకు గీతం అసుపత్రి వైద్య బృందాలను అభినందించారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాదుతూ గీతం ఆసుపత్రి ద్వారా కోవిడ్ సమయంలో నాలుగు వేల మందికి చికిత్స

తరువాయి 2లో..

## ఏపీలో కరోనా కట్టడి చర్యలు బాగున్నాయి

### ఢిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ రణదీప్ గులేరియా



అమరావతి : ఏపీలో కరోనా కట్టడి చర్యలు బాగున్నాయని ఢిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ రణదీప్ గులేరియా అన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల ఏపీలో కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ఎస్‌వోపీ పాటించడంపైనే థర్డ్‌వేవ్ ఆధారపడి ఉంటుంది. పిల్లలపై థర్డ్‌వేవ్ ప్రభావం చూపుతుందనడానికి ఆధారాలు లేవు. ఇప్పటికే చాలామంది పిల్లలు వైరస్ బారినపడి రికవరీ అయ్యారు.

కోవిడ్‌ను ఎదుర్కోవడానికి మాస్క్, టీకా తప్ప మరో మార్గం లేదు" అని అన్నారు.


## పోలీసు పతకాలు..

### ఆంధ్రప్రదేశ్‌కు 11.. తెలంగాణకు 14




దిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హెూం శాఖ సైనిక, పోలీసు అధికారులకు వివిధ పతకాలను ప్రకటించింది. వివిధ రాష్ట్రాలకు చెందిన 1,380 మంది పోలీసులకు పతకాలు అందించనుంది. ఇద్దరికి అత్యున్నతమైన రాష్ట్రపతి పోలీసు పతకాలు(పీపీఎంబీ).. 628 మందికి గ్యాలంటరీ పతకాలు(పీఎంబీ) అందించనున్నారు.

88 మందికి రాష్ట్రపతి పోలీసు పతకాలు(పీపీఎం).. 662 మందికి విశిష్ట సేవా పతకాలు ఇవ్వనున్నారు. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11 మందికి, తెలంగాణకు చెందిన 14 మందికి గ్యాలంటరీ పోలీసు పతకాలు దక్కాయి.




### పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం



విశాఖప్నటం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కోస్తా తీరం వెంబడి గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచనున్నాయి మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరిక జారీ చేశారు.

## నకిలీ చలాన్ల కలకలం..

### తీవ్రంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం



విజయవాడ: ఏపీలో నకిలీ చలాన్ల వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. రాష్ట్రంలో పలు చోట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చోటు చేసుకున్న నకిలీ చలానాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. దీనిపై డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. ఏపీలోని 9 జిల్లాల్లో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్లు తెలిపారు. ఈ ఘటనపై 10 క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో భాగస్వాములుగా ఉన్న ప్రతి అధికారి, ఉద్యోగిపైనా చర్యలు తీసుకుంటామని కృష్ణదాస్ అన్నారు.

తమ తనిఖీల్లోనే ఈ నకిలీ చలాన్ల వ్యవహారం బయటపడిందని, ఆరుగురు సబ్ రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేశామని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ వెల్లడించారు.






# గీతం 41వ వ్యవస్థాపక దినోత్సవం





అందిచామని తెలిపారు. భవిష్యత్తులో వైరస్‌ల వ్యాప్తి కారణంగా ప్రజలు మరణించకుండా ఉండాలంటే వైద్య విద్యా విధానంలో సమూలన మార్పులు అవసరమన్నారు. అలాగే వైద్య రంగంలో నిపుణుల మధ్య సంయుక్త పరిశోధనలు పెరగాల్సి ఉందన్నారు. గీతం ఆసుపత్రిని ఎయిమ్స్ తరహాలో ఉన్నతంగా తీర్చిద్దిడానికి కృషిచేస్తున్నామన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ గీతం ప్రగతిని వివరిస్తూ కరోనా సంక్షోభ సమయంలో ప్రతికూల పరిస్థితులను సమర్ధంగా ఎదుర్కొంటూ ఆన్‌లైన్ విద్యా భోదనతో పాటు అవసరమైనప్పుడు తరగతి గది శిక్షణ అందిస్తూ మిశ్రమ భోధన విధానాన్ని గీతం రూపొందించిందని తెలిపారు.

విద్యార్థులు ఇంటి వద్ద ఉంటూ గీతంలోని ప్రయోగశాలలు, గ్రంధాలయం లోని విలువైన పుస్తకాలను అభ్యసించేందుకు వీలుగా టెక్నాలజీని రూపొందించామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో విశాఖ ప్రజలకు గీతం ఆసుపత్రి అండగా నిలిచిందని పేర్కొన్నారు. గీతం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఆశయాలకు అనుగుణంగా అసుపత్రి సామాన్యులకు సేవలు అందిస్తోందన్నారు. గీతం 41వ వ్యస్థాపక దినోత్సవంలో భాగంగా కోవిడ్ -19 సమయంలో విశేష సేవలు అందించిన డాక్టర్ ఎన్.దాసరి, నర్సింగ్ సేవలు అంధించిన ఐ.ఎస్తెరు, ఎక్స్‌రే టెక్నిషన్ ఎమ్.బాలకృష్ణ, ఆర్‌టిపిసిఆర్ ల్యాబ్ టెక్నిషియన్ పి.సి.నాయుడు, పేషెంట్ సూపర్‌వైజర్ బి.టి.పి. కిరణ్‌లను ముఖ్యఅతిధి చేతులు మీదుగా సన్మానించారు. అనంతరం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) లో ఆస్పత్రి భవనానికి డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి స్మారక భవనంగా నామకరణ శిలాఫలకాన్ని ముఖ్యఅతిధి డాక్టర్ రణదీప్ గులేరియా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.గంగాధరరావు, గీతం ముఖ్య పరిపాలనాధికారి మీనా, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ సి.వి.రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.









## క్రికెట్ ప్రీమియం లీగ్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



గాజువాక : కళాకారుల క్రీడల సంక్షేమ సంఘం క్రికెట్ ప్రీమియం లీగ్ టోర్నమెంట్ బ్రోచర్ ను వైసీపీ గాజువాక ఇంఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ కళాకారులందరూ ఐక్యంగా ఉంటూ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైసిపి 64వ వార్డ్ ఇన్చార్జ్ ధర్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పోటీలు ఈ నెల 28 తారీకు నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

ఈ కార్యాక్రమంలో కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నాయి



విశాఖపట్నం: దేశంలో కొవిడ్ ప్రవర్తనా నియమావళిని పాటించడంపైనే మూడో వేవ్ ఆధారపడి ఉంటుందని దిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ రణదీప్ గులేరియా అన్నారు. విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయం 41వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొనేందుకు గులేరియా విశాఖ వచ్చారు. గులేరియాకు గీతం విద్యా సంస్థల ఛైర్మన్ శ్రీభరత్ గీతం ఫౌండేషన్ డే అవార్డును అందించారు. ఈ సందర్భంగా కొవిడ్ కేసులపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. పిల్లలపై తీవ్రంగా ప్రభావం ఉంటుందన్న దానికి సరైన అధ్యయనం లేదని, కేవలం వాళ్లకు వ్యాక్సినేషన్ కాలేదు కాబట్టి ఎక్కువగా వైరస్ బారిన పడేవాళ్లలో వీరు అధికంగా ఉంటారని అంచనా వేస్తున్నారన్నారు. ప్రత్యేకంగా ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పుడు కేసులు పెరుగుతున్నాయని, కొవిడ్ ప్రవర్తనా నియమావళిని ఏ మేరకు పాటిస్తున్నామనే అంశంపైనే వైరస్ వ్యాప్తి ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కేసుల కట్టడి ఇప్పుడు బాగుందని చెప్పిన ఆయన, హఠాత్తుగా ఒక ప్రాంతంలో కేసుల విజృంభణ జరిగితే వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే ఇతర ప్రాంతాల్లో కేసులు వ్యాపించకుండా ఉంటాయన్నారు. కరోనా వైరస్‌పై ఇప్పటి వరకు ఉన్న వ్యాక్సిన్లు బాగా పనిచేస్తున్నాయని, వైరస్ కూడా వేరు విధాలుగా రూపాంతరం చెంది వ్యాక్సిన్ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉందన్నారు. హెర్డ్ ఇమ్యూనిటీ వైరస్ తీరుపై ఆధారపడి ఉంటుందని, వ్యాక్సిన్ ప్రభావం నుంచి వైరస్ తప్పించుకోగలిగితే హెర్డ్ ఇమ్యూనిటీ సాధ్యం కాదని గులేరియా వివరించారు.

## కృష్ణా నదిలో చిక్కుకున్న 70కు పైగా లారీలు..



నందిగామ : కృష్ణా జిల్లా నందిగామ నియోజకవర్గంలోని చెవిటికల్లు వద్ద కృష్ణా నదిలో ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరిగింది. దీంతో నదిలో ఇసుక కోసం వెళ్లిన లారీలు పెద్ద సంఖ్యలో వరదలో చిక్కుకున్నాయి. అకస్మాత్తు వరదతో రహదారి కూడా కొంతమేర దెబ్బతింది. దీంతో లారీలన్నీ తిరిగి వెనక్కి రాలేని పరిస్థితిలో అక్కడే నిలిచిపోయాయి. దాదాపు 70కు పైగా లారీలు వరదలో చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో లారీ డ్రైవర్లు, యజమానులు ఆందోళన చెందుతున్నారు.

సమాచారమందుకున్న పోలీసులు, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీలను ఏదో ఒక రకంగా ఒడ్డుకు చేర్చే ప్రయత్నం చేస్తున్నారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లు, కూలీలను పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు పడవల్లో ఒడ్డుకు చేర్చుతున్నారు.



# అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నరంజి ప్రసాద్ ఎన్నిక

## ఘనంగా సన్మంనిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



విశాఖపట్నం జిల్లా పెదబయలు/పాడేరు : అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నరంజి ప్రసాద్ ఎన్నికయ్యారు. తెలుగు దేశం పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేస్తానని నరంజి ప్రసాద్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గా నియమించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి అనంతరం పెదబయలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు సీకరి సుకుమరి చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం నరంజి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నన్ను నమ్మి అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతనానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

నాకు ఈ పదవి రావడానికి ప్రోత్సహించిన అరకు ఇంచార్జ్ మాజీమంత్రి కిడారి శ్రావణ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, కూడా భూషణ్, రావు రాజారావు, మండలానికి సంబంధించి తెలుగుదేశం పార్టీనాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ గోల్డ్ కంపెనీ కార్మికుల ధర్నా




గాజువాక : ఆటో నగర్ బ్లాక్ గోల్డ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల ను అర్థంతంగా యాజమాన్యం కంపెనీకి లాకౌట్ వేయడంతో 120 మంది కార్మికులు రోడ్డున పడ్డ విషయం తెలిసిందే. మూడు నెలలుగా కార్మికులు కంపెనీ గేటు దగ్గర ఆందోళన చేస్తున్న యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆటో నగర్ లో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ బ్లాక్ గోల్డ్ కార్మికులు 105 రోజుల నుండి కంపెనీ గేటు దగ్గర కంపెనీ తెరవాలని బైఠాయిం చారన్నారు. యాజమాన్యం కార్మికుల పైన కావాలని కక్ష సాధిం పుగా 23 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను బయటికి నెట్టేయడం చాలా దుర్మార్గం అన్నారు. పెరిగిన ధరలకు అను గుణంగా జీతాలు పెంచమంటే కంపెనీకి అక్రమంగా లాకౌట్ వేయడం చాలా అన్యాయం అన్నారు. మూడు నెలలుగా కార్మికులు ఆకలితో మలమల మాడుతున్న యాజమాన్యం గాని ప్రభుత్వం గాని లేబర్ ఆఫీస్ ర్ గాని పట్టించుకోకపోవడం వల్ల దుర్మార్గమన్నారు. ఇప్పటి కైనా యాజమాన్యం స్పందించి సమస్య పరిష్కారం చేయకపోతే ఆదివారం ఉదయం 7: 00 గంటలకు కొత్త గాజువాక దగ్గర ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా బిక్షాటన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాంబాబు. రమణ లోకేష్, తాతారావు, ఆనంద్, అప్పారావు నాగరాజు పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న మంత్రి అవంతి శ్రీనివాస్

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి నివైఎస్ ఆర్సపీ మంత్రి అవంతీ శ్రీనివాస్ శనివారంనాడు దర్శించు కున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. బేడా మండపంలో వైదికులు వేధ ఆశీర్వచనం పలుకగా అధికారులు స్వామి వారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పేదలకు సహాయపడటమే లక్ష్యంగా

# కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపించబడింది

## ట్రస్ట్ చైర్మన్, జివియంసి 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : పేదలకు సహాయపడటమే లక్ష్యంగా కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించబడిందని ట్రస్ట్ చైర్మన్,జీవీఎంసీ 32 వ కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. శ్రావణమాసం సందర్భంగా వార్డు పరిధిలోని మహిళలకు కందుల నాగరాజు శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళాభ్యున్నతే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని,మహిళలకు దాదాపు అన్ని రంగాల్లో ఏభైశాతం పదవులిచ్చి గౌరవిస్తున్నారన్నారు.వార్డు ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండి,పేదలకు సహాయం చెయ్యటమే తన లక్ష్యమని కందుల ప్రకటించారు.చీరలు అందుకున్న మహి ళలు తాము ఇప్పటికే పలుదపాలు సహాయం అందుకున్నామని, సమయానికి చీరలు అందించి శ్రావణమాసం మరింత భక్తిశ్రద్ధలతో చేసుకునేందుకు అవకాశం కల్పించినందుకు కృత్ఞతలు తెలిపారు.

# ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ మెంబర్(డైరక్టర్) గా సిరట్ల శ్రీనివాస్

గాజువాక : ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ మెంబర్(డైరక్టర) గా గాజువాక నియోజకవర్గం చిన గంట్యాడ ప్రాంతానికి చెందిన వైకాపా నాయకులు సిరట్ల శ్రీనివాస్ (వాసు) నియమితులయ్యారు. శనివారం విమానాశ్రయం సలహా కమిటీ చైర్మన్, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ అధ్యక్షతన మొదటి సమావేశం జరిగింది. సమావేశం అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ టర్మినల్ భవనం పనులు పర్యవేక్షించారు. అనంతరం విమానాశ్రయం కన్వీనర్ శ్రీనివాస రావు సిరట్ల శ్రీనివాస్ ని జ్ఞాపికతో సత్కరించారు. ఈ సమావేశానికి కొ చైర్మన్-శాసనసభ్యులు గణబాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , ఆర్డీవో కిషోర్, సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన ఎంపీ ఎమ్మెల్యే సత్య నారాయణకు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కమిటీకి....

సలహా సభ్యులుగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జీవీఎంసీ కమిషనర్ సృజన, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, సిరట్ల శ్రీనివాస్ (వాసు)లు వ్యవహరిస్తారు అని ఎయిర్పోర్ట్ కన్వీనర్ శ్రీనివాస రావు తెలిపారు.

# బాలల సీతారాం కు హెచ్ఎస్‌సి యూనివర్సిటీ ప్రతిభా అవార్డ్ ప్రదానం



విశాఖపట్నం : గత కొన్నేళ్లుగా బాలల హక్కులు వారి పరిరక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఎనలేని సేవలును గుర్తించి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం కు హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ప్రతిభా అవార్డ్ ను అందజేసింది. శనివారం విశాఖ నగరం లోని ఎం.వి.పి.కోలనీలో జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ డైరెక్టర్,ఫౌండర్ డాక్టర్ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జాన్ పాల్,రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.ప్రసాద్,ప్రతినిధులు డాక్టర్ రోహిత్ లు సీతారాం కు శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం జ్ఞాపికలను అందజేసి ఈయన బాలలకు నిర్విరామంగా అందిస్తున్న సేవలను సభికులకు తెలియజేశారు. యూనివర్సిటీ ఫౌండర్ మరియు డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ జాన్ పాల్ లు మాట్లాడుతూ డాక్టర్ గొండు సీతారాం అలుపెరగని బాలల సేవలును తన యూనివర్సిటీ గుర్తించి ఈ ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేసినట్టు చెప్పారు సమాజంలో సీతారాం చేపడుతున్న బాలల సామాజిక సేవలు మరింత మందికి అవసరమని ఆయన అందిస్తున్న సేవలను సమాజం అంతా ప్రశంసిస్తోందని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ గొండు సీతారాం మాట్లాడుతూ బాలల కోసం నిర్విరామంగా తాను చేస్తున్న సేవలను గుర్తించి హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ప్రతిభా అవార్డ్ ను అందించడం ఆనందంగా ఉందని అన్నారు,ఇదే స్ఫూర్తితో భవిష్యత్ లో మరిన్ని బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టి బాలల ప్రేమ అభిమానాలుకు చేరువ అవుతానని సీతారాం అన్నారు.

# ఏపీఎంటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం



భీమునిపట్నం : జివింయంసి ప్రాథమిక పాఠశాల, జాలరి పేట లో ఏపీఎంటిఎఫ్ విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

ముందుగా ఈ కార్యక్రమం లో సి పి ఎస్ రద్దు చేయవలసినదిగా కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం

ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గతం లో ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ రద్దు చేసి, బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం కు ఏపీఎంటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవి సిద్ధార్థ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.వి.ఎస్. చంద్ర రావు, ప్రధాన కార్యదర్శి సి హెచ్. అమర్నాథ్, కోశాధికారి ఎం.గణ పతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సురేష్ కుమార్, కె.కృష్ణ వేణి, వై.వి.రవి కుమార్, వై. ప్రతాప్ సింగ్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ లు సి.హెచ్.లావణ్య, వై.వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు కె.లీలమని, టి.రామ కృష్ణ, జాయింట్ సెక్రటరీలు జి.రాజు తది తరులు పాల్గొన్నారు.

# నేడు తాణాంలో మెగా రక్తదాన శిబిరం




పరవాడ : నేడు మాజీ అనకాపల్లి మార్కెట్ కమిటి డైరక్టర్ కన్నూరు వెంకట రమణ జన్మదిన వేడుకులు కన్నూరు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. కెవిఅర్ జన్మదినం సందర్భంగా లయిన్స్ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం వారి సౌజన్యంతో తాణాం గ్రామంలో మెగా రక్తదాన శిభరం నిర్వహిస్తున్నట్లు కన్నూరు యువసేన సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు, కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గోని జయప్రదం చేయాలి అని కెవిఅర్ యువసేన సభ్యులు కోరారు.

## సింహాచలం ఆర్‌హెచ్‌సీ లో

# కోవిడ్ సురక్ష వాక్సిన్ ట్రైల్స్ సెంటర్ ప్రారంభం



సింహాచలం : 98వ వార్డు సింహాచలం ఆర్ హెచ్‌సీ లో క్రెడాయ్ సంస్థ ఆర్థిక సహాయం తో ఏఎంసీ ఆధ్వర్యంలో.....

ఏర్పాటు చేసిన కోవిడ్ సురక్ష వాక్సిన్‌ట్రైల్స్ సెంటర్ ను మంత్రి అవంతీ శ్రీనివాస్ విశాఖ వెస్ట్ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిదులు గా హాజరు కాగా 98 వ వార్డు కార్పొరేటర్ పీ.వీ.నరసింహం రిబ్బన్ కట్ చేసి సెంటర్ ప్రారంభించారు ఈ కార్య క్రమంలో ఆర్‌హెచ్‌సి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ కోవిడ్ ట్రైల్ సెంటర్ ను నా వార్డులో పెట్టినందుకు నా చేతులతో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## పప్పుశెట్టిపాలెంలో

# మొక్కలు నాటే కార్యక్రమం



మొక్కలు నాటుతున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తారురోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ వార్డు సభ్యుల నుంక రమణ, వైసిపి నాయకులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## క్షీణిస్తున్న ఉపాధి

అటు ఆర్థిక సంక్షోభం, మరోవైపున కరోనా విపత్తు మూలంగా దేశంలో ఉపాధి అవకాశాలు క్షీణిస్తున్నా ఢిల్లీ గద్దెనెక్కిన పెద్దలు ఉద్యోగ కల్పనపై ఊదర గొడుతూనే వున్నారు. కాని, వారివి ఒట్టి మాటలేనని సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వ గణాంక శాఖ విడుదల చేసిన నియమిత కాల శ్రామిక శక్తి సర్వే (పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే- పిఎల్ఎఫ్ఎస్) తేల్చి చెప్పింది. 2017 ఏప్రిల్ నుండి ప్రతి మూడు నెలలకోసారి పిఎల్ఎఫ్ఎస్ నిర్వహించి నివేదిక విడుదల చేస్తున్నారు. కరోనా మొదటి దశలో ముఖ్యంగా 2020 మార్చి 28 నుండి అమలు చేసిన 68 రోజుల లాక్‌డౌన్ సమయంలో నిరుద్యోగ భూతం ఎంతలా దేశాన్ని ఆవరించిందో నివేదిక తేటతెల్లం చేసింది. 2019 ఏప్రిల్ జూన్ మధ్య 8.9 శాతంగా ఉన్న పట్టణ ప్రాంత నిరుద్యోగిత 2020 అదే కాలంలో 20.9 శాతానికి పెరిగింది. అంటే రెట్టింపయింది. ఇటీవల విడుదల చేసిన నివేదిక వెల్లడించిన గ్రామీణ ఉపాధి వివరాలు పరిశీలిస్తే పరిస్థితి తీవ్రత మరింత స్పష్టమవుతుంది. పైన పేర్కొన్న మూడు నెలల కాలంలో ఒక కోటి 10 లక్షల మంది పట్టణవాసులు ఉపాధి కోల్పోగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక కోటి 14 లక్షల మంది కొత్తగా ఉపాధి పొందారు. వ్యవసాయ రంగంలో ఉపాధి లభించిన రోజుల సంఖ్య పెరిగినట్టు కనిపించినా పని గంటలు తగ్గిపోవడం, సగటు వేతనం దిగజారడం గురించి కూడా నివేదిక పేర్కొంది. మొత్తంగా చూస్తే శ్రామిక మార్కెట్ అన్ని వైపుల నుండి తీవ్ర ఒత్తిడికి గురయ్యిందన్నది వాస్తవం.

ఇదిలా వుండగా, 2019 జులై నుండి 2020 జూన్ వరకు ఏడాది వివరాలు చూస్తే దేశవ్యాపిత నిరుద్యోగిత రేటు 5.8 శాతం నుండి 4.8 శాతానికి తగ్గినట్టు పేర్కొనడం విస్తు గొలుపుతుంది. అయితే, కీలకమైన లాక్‌డౌన్ సమయంలో ఉపాధి ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఎంతలా క్షీణించిందో చివరి త్రైమాసిక వివరాలు తేటతెల్లం చేశాయి. అధిక ఆదాయ అవకాశాలున్న పట్టణ ఉపాధి పోయి, తక్కువ ప్రతిఫలం దక్కే గ్రామీణ ఉపాధి కొద్దిగా ఎక్కువ లభించినా ప్రయోజనం ఉండదు. ఉదాహరణకు దేశ వ్యవసాయ రంగంలో శ్రామికుని తలసరి ఉత్పత్తి విలువ 2018-19లో రూ.1.18 లక్షలు కాగా అది 2019-20లో రూ.1.02 లక్షలకు పడిపోయింది. గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో వేతనాలు కూడా ఈ కాలంలో ఘోరంగా తగ్గిపోయిన విషయం అందరికీ తెలిసిందే! ప్రజల ఆదాయాలు తీవ్రంగా తగ్గిపోయిన నేపథ్యంలో మాంద్యం నెలకొనడం, పర్యవసానంగా శ్రామికులకు మరింతగా ఉపాధి తగ్గిపోవడం జరుగుతోంది. కనుక ఉపాధి అవకాశాలను పెంచడం నేటి ప్రథమ కర్తవ్యం. అయితే, మాంద్యం వల్ల పారిశ్రామికోత్పత్తుల నిల్వలు పేరుకుపోయాయి. అవి ఉండగా పరిశ్రమాధిపతులు కొత్తగా ఉత్పత్తి చేపట్టరు. ఈ విష వలయం నుండి బయట పడడానికి ప్రజల కొనుగోలు శక్తి పెంచడం తక్షణ మార్గం. అందుకు తగిన విధంగా సహాయ ప్యాకేజిని ప్రభుత్వం ఇవ్వాలి. కాని కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ఏమీ చెయ్యకుండా (ఆత్మ నిర్భర్) ప్యాకేజి పేరిట దేశ విదేశీ కార్పొరేట్లకు దోచిపెట్టడం దారుణం. ప్రజా జీవనం, ఉత్పత్తి కార్యకలాపాలు సాగడానికి శ్రామికులు ఎటు కావాలంటే అటు క్షేమంగా వెళ్లి తిరిగి వచ్చేందుకు అవకాశం ఉండాలి. అలాంటి పరిస్థితి ఏర్పడాలంటే అందరికీ వ్యాక్సినేషన్ జరగాలి. తద్వారా కరోనా మహమ్మారిని కట్టడి చేయడమూ సాధ్యమవుతుంది. కాని, కేంద్ర ప్రభుత్వం టీకా సరఫరాలో ఘోరంగా విఫలమైంది. ఇప్పటికైనా దేశీయ టీకా ఉత్పత్తి సామర్థ్య పెంపుదలకు చర్యలు చేపట్టి ఈలోగా అవసరమైన మేరకు విదేశాలనుండి దిగుమతి చేసుకోవాలి. వయోజనులందరికీ సార్వత్రిక ఉచిత టీకా అందజేయాలి.

నిరుద్యోగ భూతం ఇంతలా వెంటాడుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ యువతీ యువకులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో రిక్రూట్‌మెంట్ జరిపే డిఎస్‌సి, గ్రూప్స్, పోలీసు ఉద్యోగాల ఊసెత్తకపోవడంతో ఆగ్రహం పెల్లుబికి ఆందోళనలకు పూనుకుంటున్నారు. యువ శక్తికి తగిన పని కల్పించడం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందన్న వాస్తవాన్ని ఏలినవారు గ్రహించడం ఎంతో అవసరం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విజ్ఞతతో వ్యవహరించి సవరించిన జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పనపై శ్రద్ధ వహించాలి.

# వ్యక్తిగత మరుగుదొడ్ల అవినీతి ఏమైంది..?

- ఎంపీడీవోలనూ విధుల నుండి తొలగిస్తే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందా..?
- కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాజేసే అధికారం వీళ్లకు ఎవరిచ్చారు?
- ఏసీబీ, సచివాలయ, సోషల్ ఆడిట్లు ఏమి తేల్చిందో చెప్పాలి



పాడేరు : పెండింగ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి లేదంటే ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకు పోతామని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి కొమ్మ పృథ్వీరాజు ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయకుండా చాల గ్రామాలలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటిస్తున్నట్లు తేదీలతో సహా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టి ప్రచారం చేయడం ఎంత మాత్రం సరికాదని ఈ విషయంలో వాస్తవం ఏదో అవాస్తవం ఏదో తెలుసుకోలేనంత అమాయకులు గిరిజనులు కాదని ఈ విషయాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు తెలుసుకోవాలన్నారు.విశాఖ ఏజెన్సీ 11 మండలాల్లో 2017 సంవత్సరం కేంద్రప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం ఒక కుటుంబానికి 18 వేల రూపాయల చొప్పున కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందని ఈ నిర్మాణ బాధ్యతలను ఆయా మండల అభివృద్ధి అధికారులకు అప్పజెప్పడం జరిగిందని అయితే ఇంత భారీ మొత్తంలో నిధులు చూసినా అవినీతి అధికారులు కొద్ది మంది అధికార పార్టీ ముఖ్య నాయకులు కాంట్రాక్టర్లు కలసి గిరిజనుల కోసం ఖర్చు పెట్టడం మానేసి ఈ నిధులను ఏదో విధంగా కొట్టేయాలని అక్కడికక్కడ అందినంత దోచుకుని ఆదివాసులకు తీరని ద్రోహం చేశా రని మండిపడ్డారు.మోసపడుతున్న ఆదివాసుల తరపున గిరిజన సంఘం గిరిజన సమైక్య ఆధ్వర్యంలో ఏడాది క్రితం పెద్దఎత్తున కొన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి అవినీతిపరుల బండా రాన్ని ఆధారాలతో సహా బయట పెట్టగా పాడేరు పెద బయలు ఎంపీడీవోల ను విధుల నుండి తొలగించారు. కానీ లబ్ధి దారులకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పలేదు.ఈ విషయాన్ని పాడేరు అరకు ఎమ్మెల్యే లు కూడా స్పందించకపోవడం విశేషం అధికారులకు ఒత్తిడి చేయగా నాటి మన ఐటిడిఎ పిఓ వెంకటేశ్వర్లు గారు సబ్ కలెక్టర్ గా ఉన్నప్పుడు గ్రామ స్థాయి విచారణ జరిపి మరుగుదొడ్ల నిర్మాణం లో జరిగిన లోపాలు అవకతవకలపై నివేదికను తయారుచేసి ఏసీబీ వారికి అప్పజెప్పారు. ఈ విషయం లో సోషల్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించగా సచివాలయ స్థాయిలో సర్వే నిర్వహించి ఒక్క పెదబయలు మండలంలోనే అక్షరాల 10 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేసారు.

అయితే నాటి నుండి నేటి వరకు ఈ సమస్యపై ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం చాలా దారుణం బాధాకరం. ప్రతిరోజు తెల్లవారగానే మొండి గోడల తో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్ల కళ్ళకు దర్శనమిస్తున్న ప్రతిసారి అధికారుల నిర్లక్ష్యమే యధార్థం అవుతున్నాయి వర్షాకాలంలో అడుగు బయట వేయలేని పరిస్థితి నెలకొందని చాలా గ్రామాలలో ఆదివాసులు పాముకాటుకు గురి కాబడి మృతి చెందు తున్నారని స్వచ్ఛభారత్ ఆశయం ఆదివాసి ప్రాంతంలో ఉన్న అవినీతి అధికారుల జేబులు నిండేలా చేసి ఆదివాసులకు ఆశలే మిగిలేలా చేసిందని మరుగుదొడ్ల నిర్మాణానికి పాటించ వలసిన నియమ నిబంధనలు ఏమీ పాటించకుండా గిన్నెల కోట,జామి గూడా వంటి అనేక గ్రామ పంచాయితీలలో సెప్టిక్ ట్యాంక్ బదులు ప్లాస్టిక్ డ్రమ్ములు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారని ఇంత దుర్మార్గంగా ఆదివాసులను మోసగించిన విధంగా ఇంకె క్కడ మోసగించి ఉండరన్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందిస్తూ లబ్ధిదారు లకు పూర్తి న్యాయం చేయాలని లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు.

# భద్రతా వలయంలో దిల్లీ.. ఎర్రకోట వద్ద బహుళ అంచెల సెక్యూరిటీ!

దిల్లీ: స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో దేశ రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. వేలాది మంది భద్రతా సిబ్బంది పలు వ్యూహాత్మక ప్రాంతాలతో సహా దిల్లీ సరిహద్దుల్లో మోహరించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించనున్న వేళ అక్కడ బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, దిల్లీ సరిహద్దు ప్రాంతాల్లో ఉండే రైల్వేస్టేషన్లు, బస్సు టెర్మినల్స్‌తో పాటు నగరవ్యాప్తంగా భారీగా బారికేడ్లు పెట్టారు.

విధ్వంస నిరోధక చర్యల్లో భాగంగా పోలీసులు యమునా నదిలో మోటార్ బోట్లతో పాటు నగరవ్యాప్తంగా ముమ్మరంగా పెట్రోలింగ్ కొనసాగిస్తున్నారు.

ఈసారి స్వాతంత్ర్య వేడుకల్లో వైమానిక వస్తువులు, బెలూన్లు అనుమతించడంలేదని దిల్లీ పోలీ సులు స్పష్టంచేశారు. నగరంలో పలు వ్యూహాత్మక ప్రదేశాలు, ఎర్రకోట వద్ద సివిల్ డ్రెస్‌లో పోలీసు సిబ్బందిని అదనపు నిఘాలో భాగంగా మోహరించారు.

దిల్లీ సరిహద్దుల్లో వాహనాలన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నట్టు తెలిపారు. దేశ రాజధాని నగరంలోని ప్రధాన మార్గాలను రేపు ఉదయం 4గంటల నుంచి 10గంటల వరకు మూసివేస్తున్నట్టు వెల్లడించారు.

# జనచైతన్యమండలి కార్యకర్తల త్యాగాలు మరువలేనివి



విశాఖపట్నం : జనచైతన్యమండలి ఆంధ్రప్రదేశ్ కార్యకర్తల త్యాగాలు మరువ లేనివని వెలకట్టలేవని జనచైతన్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ పెయ్యల పావన్ ప్రసాద్ పేర్కొన్నారు.. స్థానిక అంబెడ్కర్ భవన్లో ఇటీవల కోవిడ్ కారణంగా మరణించిన కార్యకర్తల సంతాపసభలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలి సీనియర్ కార్యకర్త డప్పు కళాకారుడు పీ.తాతాజీ, ఎన్. శంకర్, ఎస్.మల్లయ్య, ఎన్. గణేష్ అకాల మరణం దరదృష్టమని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసారు. సమావేశానికి మండలి రాష్ట్ర కో కన్వీనర్ పీ.రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అమరులైన జనచైతన్య మండలి కార్యకర్తలు అంబెడ్కర్ భావజాలాన్ని పుణికిపుచ్చుకుని నిబద్ధతతో అనేక పోరాటాల్లో మమేకమై జాతిప్రక్కన నిలబడ్డారని, ఏరకమైన ప్రలోభాలకు లొంగకుండా నిజమైన అంబేడ్కరీయులుగా నిలిచారని పేర్కొన్నారు. వారు జాతికి చేసిన అనేకసేవలను కొనియాడారు. జనచైతన్యమండలి తరపున తాతాజీ కుటుంబానికి మూడులక్షల ఇరవైఐదు వేలు, ఎన్. గణేష్ కుటుంబానికి ఒక లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు, అలాగే పోస్ట్ కోవిడ్ దుష్ఫలితం దృష్ట్యా కాలు పోగొట్టుకున్న టీ.గొండయ్య ఆసుపత్రి ఖర్చులకు 80వేల రూపాయలకు పైగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆ బాధిత కుటుంబాలకు జనచైతన్య మండలి అండగా ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు సమావేశంలో అంబెడ్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు ఎన్. చిట్టిబాబు, డా. బి. తాతారావు, జనచైతన్య మండలి శ్రీకాకుళం జిల్లా నుండి ఆదవ్ కుమార్, మాధవరావు, విజయనగరం జిల్లా నుండి జీ.సురేష్, టీ.గొండయ్య, విశాఖజిల్లా అధ్యక్షులు లండా కృష్ణారావు, డా ఎన్ నూకరాజు, జీ అశోక్, నర్సింగరావు, దేవుడుబాబు, తూర్పుగోదావరి జిల్లా నుండి డా.కాశీ రామారావు, నేలపూడి పెద్దిరాజు, బి ఎస్ ఐ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి మల్లయ్య రాజు, వై.చంద్రమోహన్, కె.సత్య, అర్జున్, డి.సత్తిబాబు అమరులైన కార్యకర్తల కుటుంబసభ్యులు, వివిధ జిల్లాల కార్యకర్తలు పాల్గొని త్యాగధనులైన అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించారు. జనచైతన్య మండలి కళాకారులు అమరవీరుల త్యాగమయజీవితాలను కీర్తిస్తూ పాటలు పాడి నివాళులు ఘటించారు.

# పంచాంగం

| మాసం : శ్రావణ ; తిథి : సప్తమి ఉ.9.50; స్వాతి ఉ.6.46; విశాఖ రా.తె.5.09; వ.మ.12.00 ల 1.28. | ఆదివారం 15-08-2021 |
|---|---|

**మేషం** : భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది. **వృషభం** : స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిథునం** :విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు, మీ పాత సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంకల్పం నెరవేరుతుంది. రిఫ్రిజిరేటర్... రిప్రజెం టేటివ్‌లు, కొబ్బరి పండ్లు, పూలు కూరగాయలు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటివారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : కొత్తగా చేపట్టిన వ్యాపారాలలో పోటీతత్వం ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. హోటల్, కేటరింగ్ రంగాలవారికి లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : విందులు, దైవ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులకు సదవకాశాలు లభిస్తాయి. మీ కళత్ర ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగస్తులు విలువైన కానుకలు అందించి అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : ప్రైవేట్ సంస్థలలోని వారికి విదేశాలు వెళ్ళే అవకాశం లభిస్తుంది. స్తీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. **ధనుస్సు** : విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏకీభవిం చలేకపోతారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడిలేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

## ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



## రన్దీప్ గులేరియాని సన్మానించిన పబ్లిక్ రిలేషన్ సోసైటి ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ సభ్యులు



విశాఖపట్నం : కోవిడ్ -19 పై ప్రజలకు అవగాన కల్పిస్తూ దేశ ప్రజల ఆరోగ్యంపై భద్రతకు నిరంతరం కృషి చేస్తున్న ఆల్ ఇండియా ఇని స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ పద్మశ్రీ ప్రొఫెసర్ రన్దీప్ గులేరియా విశాఖ నగరానికి విచ్చేసిన సందర్భంగా....

ఆయనను విశాఖ లో గల నోవోటెల్ హెూటల్ లో కలసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ చాప్టర్ చైర్మెన్ పి ఎల్ కె మూర్తి, కోశాధికారి ఎన్.వి.నర్శింహం తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదానికి నిలయంగా
## యారాడ రహదారి మలుపులు



మూలగాడ : యారాడ ఘాట్ రోడ్డులో ప్రయాణం ప్రమాద కరంగా మారింది. ఇక్కడి రక్షణ గోడలు శిథిలావస్థకు చేరడంతో ఏ క్షణంలో ఏ వాహనం లోయలోకి పడిపోతుందోననే భయం నెలకొంది. రోజూ వందలాది వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటాయి. పర్యాటకులు, స్థానికులు, నేవీ ఉద్యోగులు ఇటుగానే వెళుతుంటారు. అసలే ప్రమాదకర మలుపులు, ఆపై రక్షణ గోడలు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోననే భయం అందరిలోనూ ఉంది. ఈ రోడ్డులో విద్యుత్ దీపాలు లేక పోవడంతో రాత్రి వేళ అంధకారం అలముకుంటోంది. దీంతో ఈ మార్గంలో రాత్రి ప్రయాణం చాలా కష్టం. అధికారులు స్పందించి ఈ మార్గంలోని రక్షణ గోడలకు మరమ్మతులు చేయాలని, అలాగే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పాడేరు నియోజకవర్గం శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన గిరిజన సహకార సంస్థ చైర్మన్ శోభా స్వాతిరాణి



పాడేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ శోభా స్వాతి రాణి, శాసన సభ్యులు, పాడేరు నియోజకవర్గం కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మిని పాడేరులో వారి ఇంటి వద్ద మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంలో గౌరవ శాసన సభ్యులు, పాడేరు నియోజకవర్గం కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, గిరిజన సహకార సంస్థలో సిబ్బంది కొరత వలన సంస్థ పని తీరులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరియు గిరిజన సహకార సంస్థను బలోపేతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు డా.తమర్భ నర్సింగరావు, వై.ఎస్సార్ పార్టీ పాడేరు మండల అధ్యక్షుడు సుదర్శన్, సర్పంచులు, ఎమ్.పి.టి.సి అభ్యర్థి గిడ్డి విజయలక్ష్మి మరియు వై.ఎస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి
### రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరా బాదు కు చెందిన హేమంత్ రూ.1,00,000/- విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్ రమణ కు అందజేసి ప్రతీ సంవ త్సరం దీనిపై వచ్చు వడ్డీతో మార్చి 30వ తేదీన హేమంత్ పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రమణ దాతలను అభినందించారు.

## ఆర్అండ్బి రహదారిపై అడ్డంగా గ్రావెల్
### భయాందోళనలో ప్రయాణికులు



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో ప్రధాన రహదారిపై గ్రావెల్ ను దిగుమతి చేసి రహదారును ఒక ప్రక్క మూసివేశారు. వివరాల్లోకి వెళితే ఉప్పూడి గ్రామంలో నూతనంగా నిర్మించ బోయే సచివాలయంకు ఉప్పూడి గ్రామానికి చెందిన వెలిగట్ల సత్యనారాయణ అనే రైతు పట్టాభూమి కబ్జా చేసేందుకు అగ్ర కులస్థులు ప్రయత్నాలు చేసినప్పటికీ కుదరక పోవడంతో గ్రావెల్ ను రోడ్డుకు అడ్డంగా దింపి మా వెనుక రాజకీయ నాయకులు ఉన్నారన్న అహంకారంతో గ్రావెల్ ను దిగుమతి చేసి రహదారును మూసివేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఏక్షణంలో ఏమి ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయాందోళనలో ప్రయాణికులు, గ్రామస్థులు ఉన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### యథాస్థానానికి కాకినాడ రైతుబజార్లు

కాకినాడ : ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 16 నుండి తెరుచుకోబడుతున్న కారణంగా కాకినాడ లోని రెండు రైతుబజార్లు 16 వ తేదీ సోమవారం నుంచి యథాస్థానానికి మార్చబడతాయని కాకినాడ అర్బన్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బెండా విష్ణు ప్రకటనలో తెలిపారు.కోవిడ్ రెండో దశ కారణంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దగల రైతు బజార్ శ్రీనగర్ బాలికల పాఠశాల,గాంధీనగర్ లోని రైతుబజార్ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందని,వీటిలో 50 శాతం రైతులను మాత్రమే అనుమతిస్తూ ప్రారంభిస్తామని తెలిపారు. వినియోగదారులు ఈ మార్పు గమనించి కోవిడ్ నిబంధనలనను సరించి,మాస్క్ ధరించి, సామాజిక దూరం పాటిస్తూ తమకు సహకరించాలని కోరారు.

### స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరం చేయవద్దని
## జివియంసి వద్ద 135వరోజుకి చేరుకున్న నిరాహార దీక్షలు



విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరం చేయవద్దని జీవీఎంసీ గాంధీ విగ్రహం నిరాహారదీక్షలు 135 రోజుకి చేరుకున్నాయి. నేటి ఈ దీక్షలో ఆశ వర్కర్స్ యూనియన్ పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ప్రభుత్వరంగాన్ని నాశనము చెయ్యడమే తమ లక్ష్యంగా పెట్టుకుంది. దేశాన్ని కార్పొరేట్లలకు దోచిపెట్టేందుకు ఈ విధానాలు అమలుచేస్తోందన్నారు. నిజమైన దేశభక్తుల్కైన ప్రజలు ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రైవేటీకరణ వలన ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు కోల్పోతామన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా పెంచాయని, ప్రైవేటీకరణవలన ఈ భారాలు మరింత పెద్దఎత్తున పెరిగి కుటుంబ జీవనం అస్తవ్యస్తమౌతుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌తో పాటు రక్షణ రంగం, పోర్టులు, రైల్వే, ఎల్.ఐ.సి, ఇన్యూరెన్స్, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలన్నింటీని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రైవేటుకు అమ్ముతోందని దీనివలన ఉన్న ఉద్యోగాలు పోవడంతో పాటు భవిష్యత్‌లో యువతకు ఉపాధి అవకాశాలు క్షీణించి వీరి జీవితాలు అందకారమవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ స్థితిలో ప్రభుత్వరంగ సంస్థలు కాపాడుకోవడం, స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అపడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. శనివారం దీక్షలో పాల్గొన్న ఆశవర్కర్స్‌ను అభినందిస్తూ ఈ దీక్షలు దేశభక్తి యుతమైనవని విశాఖ మహిళలంతా ఉద్యమంలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి మహిళలు సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో యూనియన్ నాయకులు పి.మణి, ఆనందకుమారి, విజయలక్ష్మి, పద్మావతి, కుమారి, పద్మ, మేరీలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరానికి కృషి



గాజువాక : కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తానని రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్పర్సన్ పిల్లి సుజాత తెలిపారు. పెదగంట్యాడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు పీత సన్యాసిరావు అండీ బోయిన రాము నాయుడు ఆధ్వర్యంలో శనివారం కల్లుగీత కార్మికుల సమస్యలను యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత డైరెక్టర్ అండి బోయిన లక్ష్మీ లకు యాత సంఘం అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు సెక్రెటరీ కడవల ఈశ్వరరావు లు అన్ని గ్రామాల సమస్యలను తెలియపరిచారు. ఈ సందర్భంగా చైర్మన్ పిల్లి సుజాత మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి,సమస్యలను పరిష్కరించెందుకు కృషి చేస్తానని తెలియజేశారు. డైరెక్టర్ అండీ బోయిన లక్ష్మీ మాట్లాడుతూ...

విజయవాడలో సజ్జల రామకృష్ణారెడ్డి బీసీ మినిస్టర్ వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో జరగబోవు మీటింగ్ లో కల్లుగీత కార్మికుల సమస్యలను వాళ్లకు విన్నవించి వాళ్ల యొక్క సమస్యలను పరిష్కరించే లాగా కృషి చేస్తామని తెలిపారు. కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి పోవడం వలన మరణించిన వారికి గాయాలైన వారికి ప్రభుత్వం నుండి ఎక్స్గ్రేషియా రావడం కోసం, కల్లుగీత వృత్తి ఆరు నెలలు మాత్రమే ఉంటుంది కనుక మిగిలిన ఆరు నెలలకు ప్రభుత్వం నుండి జీవనభృతి ఇప్పించే విధంగా, కిస్తీలు చెట్లు పన్నులు ముందున్న మాదిరిగా పునరుద్ధరించాలని గీత కార్మికుల కుటుంబాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా విజయవాడలో సజ్జల రామకృష్ణ రెడ్డికి వేణుగోపాల్ కృష్ణకి సమస్యలను తెలియచేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు పిల్లి నూకరాజు, పూడి వెంకట రమణ, చెల్లి బోయిన నాయుడు , అప్పలరాజు, పోతల రమణ సంపంగి అప్పల మూర్తి, కురుమ అప్పారావు, నాగల అప్పారావు ఓనమ వెంకట రమణ కుల సంఘ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వరుపుల రాజా జన్మదిన వేడుకలను జరుపుకున్న
### అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు





అన్నవరం : తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంఛార్జి వరుపుల రాజా జన్మ దిన వేడుకలను అన్నవరం తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ మెయిన్ కమిటీ కార్యదర్శి సరమర్ల మధు బాబు మాట్లాడుతూ నియోజక వర్గం లో వరు పుల రాజా పేద ప్రజలకు అందుబాటులో వుంటూ, పార్టీ ని మరియు కార్య కర్తలకు ధైర్యాన్నిస్తూ పార్టీ ముందుకు నడిపించుకుని తీసుకువెళ్తున్నారని, రాజా గారి నాయకత్వం పై అందరూ ఆశలు పెట్టుకున్నారని 2024 సంవత్సరంలో కాబోయ్ ఎమ్మెల్యే అవుతారని తెలియజేసారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారు సురేష్, రాయి శ్రీనివాస్, కడుపుకట్ల కృష్ణ, అమలాపురం సత్తిబాబు, పసుపులేటి గంగాధర్, శంఖవరం మండలం టీడీపీ సోషల్ మీడియా నాయకులు ఆవాల ప్రసాద్, గవిరెడ్డి గోపి, సిద్దా బాబురావు, కోళ్ల సురేష్, చింతాడ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న కింతాడ ఈశ్వరావు
### వైసీపీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్




పరవాడ : సుజాతా నగర్ క్యాంప్ కార్యాలయంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అధీప్‌రాజ్ సమక్షంలో 79వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కింతాడ ఈశ్వర్ రావు వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరము ఈశ్వరావు మాట్లాడుతూ జగనన్న సంక్షేమపథకాలు నచ్చి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం తీసు కున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , వైసిపి పెందుర్తి ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, వైసీపీ సీనియర్ నాయకులు కాసు అంజిరెడ్డి, సుందరపు అప్పారావు, సుందరపు శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

### యూరిక్ యాసిడ్ రక్త పరీక్షపై అవగాహన కలిగి ఉండాలి : డా.చప్పిడి



కాకినాడ : యూరిక్ యాసిడ్ రక్త పరీక్షపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,40సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు యూరిక్ యాసిడ్ పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ కోశాధికారి అలై డా.చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.స్థానిక గాంధీనగర్ అశ్వని హాస్పిటల్ నందు హెల్త్ అవేర్ సంస్థ ఆధ్వర్యంలో యూరిక్ యాసిడ్ రక్త పరీక్ష శిభిరం నిర్వహించారు ఈ సందర్భంగా 75మందికి ఉచితంగా రక్త పరీక్షలు చేసి తగిన జాగ్రత్తలు,సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఒక వ్యర్థ పదార్థం అని ఇది ప్యూరిన్ అనే పదార్థం వల్ల ఏర్పడుతుందని ఈప్యూరిన్ అనేది మనం తినే చాలా ఆహార పదార్థాలలో విరివిగా ఉంటుందని, లివర్, షెల్ ఫిష్ మొదలగు వాటిలో ఎక్కువగా ఉంటుందని చెప్పారు. అలాగే యూరిక్ యాసిడ్ పెరగడం వలన మనకి గౌట్ వ్యాధి, కీళ్ళ నొప్పులు వంటి వ్యాధులు వస్తాయని, ముఖ్యంగా దీనివలన మూత్రపిండాలు సరిగా పనిచేయవన్నారు.అందువలన ప్రతిఒక్కరు రోజుకి 3 లేక 4 లీటర్లు మంచినీరు త్రాగాలని సూచించారు.

## పల్లంకుర్రు లో పురోహితులు మృతి



కాట్రేనికోన : మండల పరిసర ప్రాంతాల్లో లో గత యాభై సంవత్సరాలుగా పురోహితం చేయిస్తున్న పల్లంకుర్రు గ్రామానికి కి చెందిన శిష్టా పరదేశి శర్మ ఆనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె పరదేశి శర్మ మృతి కాట్రేనికోన మండలానికి తీరని లోటని బ్రాహ్మణ సంఘానికి పురోహిత సంక్షేమానికి చాలా కృషి చేసారని ఆయన లేకపోవడం తీరని లోటని జిల్లా యువజన విభాగ బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షుడు ఆకొండి మహేష్ శర్మ భారతి పురోహిత సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఆకొండి రామకృష్ణ ప్రధాన కార్యదర్శి నాగాభట్ల బుజ్జి కోసాధికారి నాగాభట్ల రవి ప్రసాద్ ..తాతపూడి కృష్ణ పెద్దింటి వ్యాసమూర్తి శిష్ట పరదేశి శర్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. నివాళులు అర్పించారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచ్ సుజాత ముత్యాలు



పరవాడ : ఇటీవలే నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లు శిక్షణా తరగతులలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట లో పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్నారు. ఈశిక్షణా తరగతుల్లో సర్పంచ్ యొక్క విధివిధానాలు ,సలహాలు తథితర విషయాలు పై శిక్షణ పొందారు. అనంతరము జిల్లా పంచాయతీ రాజ్ సిఈఓ చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు.

### కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఆనందయ్య కరోనా నివారణ మందు పంపిణీ

భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధ శ్రీ జయంతి సందర్భంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆనందయ్య కరోనా నివారణ మందు ఐదు వేల మందికి ఉచితంగా అందజేస్తామని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి అన్నారు. కరోనా మహమ్మారి మూడవ వే కారణంగా ఆనందయ్య కరోనా నివారణ మందుని పంపిణీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రేషన్ కార్డు అప్‌డేట్ తప్పనిసరి

### కొయ్యూరు తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు

కొయ్యూరు : తెల్లరేషన్ కార్డు పేరు ఉన్న ప్రతీ లబ్ధిదారులు తమ చేతి వేళ్లను విధిగా వాలంటీర్లకు ఫింగర్ అప్‌డేట్ నమోదు చేసుకోవాలని కొయ్యూరు తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు లబ్ధిదారునికి సరఫరా చేస్తున్న నిత్యవసర సరుకులు పొందటంతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నమోదుకు ప్రతీ ఒక్కరికి ఈకేవైసి పింగర్ అప్‌డేట్ అయి ఉండాలన్నారు. దీని కోసం పంచాయతీ పరిధిలో పని చేస్తున్న గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వచ్చి తెల్లరేషన్ కార్డులో పేర్లు ఉన్న వారందరి నుంచి పింగర్ అప్‌డేట్ చేస్తారని వారికి లబ్ధిదారులు సహకరించాలని తెలిపారు. సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు వారం రోజుల్లోగా అన్ని పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ఈకైవేసి ప్రోగ్రాంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు తమ పదివేళ్ల ఫింగర్స్‌ను అప్‌డేట్ చేసుకొని వారికి ప్రభుత్వ రాయితీల పోకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.

### పశాంతి పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో

## ఆజాదీకా అమృత మహోత్సవ్ వేడుకలు

అచ్యుతాపురం : బ్రిటీష్ పాలన నుండి భారతమాతకు విముక్తి లభించి 75 సంవత్సరాలు కావస్తున్నా సందర్భంగా నేడు (ఆగస్టు 15) ప్రశాంతి పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత మహోత్సవ్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రశాంతి విద్యా సంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తమ కళాశాల యన్‌సిసి క్యాడెట్లు ఆధ్వర్యంలో 500 అడుగుల జాతీయ జెండా కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిలుగా లెఫ్టనంట్ కల్నల్ స్నేహలోక దాస్, నెహ్రూ యువకేంద్రం జిల్లా సమన్వయకర్తలు తదితరులు హాజరవుతారన్నారు.

## పాఠశాలలు తెరిచేందుకు ఉపాధ్యాయులు సిద్ధం కావాలి

మాకవరపాలెం : ఉపాధ్యాయులంతా పాఠశాలలు తెరిచేందుకు సిద్ధం కావాలని ఎంఇఒ సాయిశైలజ అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

ఈ నెల 16 నుంచి కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలు తెరచుకోనన్నాయన్నారు. మండలంలో సుమారు 160 మంది ఉపాధ్యాయులు ఉండగా, ఇందులో 22 మంది మినహా మిగిలిన వారంతా వ్యాక్సిన్ వేయించుకున్నట్లు చెప్పారు.

# స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు వచ్చిన గిరిజన బ్రతుకుల్లో మార్పు ఎది?



పాడేరు : స్వాతంత్ర్యం వచ్చి 75 ఎళ్ళు వచ్చిన ఏజెన్సీకి ఆనుకొని ఉన్న నాన్ షేడ్యూల్డ్ గిరిజన గ్రామాలల్లో గిరిజనులు బ్రతుకుల్లో మార్పు లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు శనివారం అయిన ఓప్రకటన విడుదల చేశారు విశాఖ జిల్లాలోని 9 మండాలాల్లో 320 గిరిజన గ్రామాలు 95 వేలు జనాభా కలిగిన గిరిజన గ్రామాలకు నేటికీ స్వాతంత్ర ఫలాలు అందడం లేదు విద్యావైద్యం రోడ్డు సౌకర్యం మంచి నీళ్ళు అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది. సుదీర్ఘ ప్రాంతాలునుండి గెడ్డల్లో ఊటనీళ్ళు తోడుకోవటం డోలిమోతలు మోస్తూ పూరిగుడెసెల్లో జీవిస్తున్నారు. గిరిజన బ్రతుకుల్లో 75 ఎళ్ళు స్వాతంత్రం కనిపించడం లెదు ఏజెన్సీని ఆనుకోని ఉన్న నాన్ షేడ్యూల్డ్ గిరిజన గ్రామాలను 5 వ షేడ్యూల్డ్ లో చేర్చడంలో పాలకవర్గాలు బాద్యతగా వ్యవహరించలేదు జిల్లాలోని తోమ్మిది మండలాల్లో దేవరాపల్లి చీడికాడ వి మాడుగుల రావికమతం రోలుగుంట నాతవరం గోల్కొండ కోటవురట్ల ఆనంతగిరి కోన్ని పంచాయతీ లు నర్సీపట్నంలో కోన్ని గ్రామాలు మూడు వందల పైచిలుకు గిరిజన గ్రామాలు ఐదవషేడ్యూల్డ్ లో చేర్చకుండ నిర్లక్ష్యానికి గురి కాబాడ్డాయి వీటిని ప్రస్తుతం అదికార పార్టీ షేడ్యూల్డ్ ఏరియాలో చేర్పిస్తామని తేనేపూసిన కత్తిలాంటి తీయ్యనిమాటలుచేప్పి నమ్మబలికి గిరిజన సలహా మండలి లి(ట్రబుల్ ఎడ్వాజరికమిటి)లి 112 గిరిజన గ్రామాలకు పరిమితం,చేసి సంవత్సరం క్రితం తీర్మానం చేయడం జరిగింది దీనిపై గిరిజన ప్రజాసంఘాలు ఆందోళనతో మరల తహశీల్దార్లు చేత క్షేత్రస్తాయి రిపోర్టు తెప్పించు కోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది ఇది సంవత్సర కాలంనుండి కాలయాపన చేస్తుంది తప్ప ఇప్పటి వరకు పూర్తి కాలెదన్నారు తహశీల్దార్లు వందశాతం గిరిజన పంచాయతీలు ఉంటేనే ప్రతిపాదనలు పంపిస్తామని నాన్ ట్రబుల్ ల్సు తో కలిసి ఉన్న చివారు గిరిజన గ్రామాలను ప్రతిపాదనలు పంపిడం లేదన్నారు నిజానికి చివారు గిరిజన గ్రామాలు కూడ వందశాతం గిరిజనులు నివశిస్తున్నారు వీరిని ఇప్పుడు గుర్తించక పోతే తీవ్ర నష్టం జరుగుతుంది ఇప్పటికే 1956 ,1976 లో రెండు సార్లు రాష్ట్రపతి ఇచ్చిన గజిట్డ్ నోటిఫికేషన్లో విశాఖజిల్లాలోని తోమ్మిది మండలాల్లో గిరిజనులకు అన్యాయం జరిగింది ఇప్పుడు మరల అదేవిధంగా చేస్తే గిరిజనులు నష్టపోతారని అన్నారు ప్రతి చివారు గిరిజన గ్రామాన్ని గుర్తించి తహశీల్దార్లు ప్రతిపాదనలు పంపించి జిల్లా కలెక్టర్ వారిద్వారా ఐటిడిఎ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అమోదించిన తరువాత అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర పతికి పంపించి రాష్ట్ర పతి ఆమోదం ద్వారా గిరిజన గ్రామాలు ఐదవషేడ్యూషేల్డ్ లోచేర్చబడాతాయని కాని అవిదంగాకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని రాష్ట్రలోని గిరిజనులకు కళ్ళబోళ్ళిమాటలు కాలేక్షపం తీర్మానాలు చేయడం గిరిజనులను మోసం చేయడమేనని తెలిపారు. ఇప్పటికే ఐదవషేడ్యూల్డ్ లో చేర్చకపోవడం వలన 75 సంవత్సరాల స్వతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఏటువంటి అబివృద్ధికి నోచుకోక ఐటిడిఎ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు ఉపాధి అవకాశాలు ఉద్యోగాలు జివోనెంబరు (3) 1/70 భూ బదలాయింపు చట్టం లాంటివి వర్తించకపోవడం వలన నాన్ షేడ్యూల్డ్ గ్రామాలు గిరిజనులు నష్టపోయారు 75 సంవత్సరాల స్వాతంత్ర ఫలాలు గిరిజనులుకు నేటికీ అందడం లెదు విద్యావైద్యం ఉపాధి అవకాశాలు అందడం లెదు

నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతున్నాయి స్వతంత్రరం వచ్చి 75 సంవత్సరా వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న పాలకులు త్రాగు నీరు రోడ్లు కరంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో గిరిజన గ్రామాలను గుర్తించి ఐదవ షేడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలి అప్పుడే గిరిజనులు కు నిజమైన స్వాతంత్ర్య వచ్చినట్లు, దీనికి స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని కాని భూస్వాములు ధనవంతులు కోమ్ముకాస్తూ అడ్డంపడుతున్నారు దీనికి తగిన మూల్యంచేల్లించక తప్పదు వెంటనే నాన్ షేడ్యూల్డ్ గిరిజన గ్రామాలను ఐదవషేడ్యూ ల్డ్ లో చేర్చాలి 75 ఏళ్ళు స్వాతంత్రఫలాలు గిరిజనులుకు అందించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# మొబైల్‌లో దిశా యాప్ చూపండి - ఉచితంగా ప్రయాణించండి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు గిరిజనశాఖ మంత్రివర్యులు పుష్పా శ్రీవాణి
- దిశా యాప్ పట్ల ప్రజలో అవగాహన కల్పించేందుకు పోలీసుల వినూత్న ప్రచారం
- మొబైల్ లో దిశా యాప్ చూపి, పట్టణంలో ఉచితంగా ప్రయాణించాలని కోరిన జిల్లా ఎస్పీ





విజయనగరం : ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొబైల్స్‌లో దిశా యాప్ చూపిన వారికి పట్టణంలో ఉచితంగా బస్సులో ప్రయాణించే విధంగా పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. ఈ వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు పాముల పుష్పా శ్రీవాణి ముఖ్య అతిధిగా హాజరై, దిశా పోలీసు స్టేషను వద్ద ప్రారంభించారు. అనంతరం, జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు దిశా యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు, మొబైల్స్‌లో దిశా యాప్ ఉన్నవారికి పట్టణంలో మూడు రోజులపాటు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే విధంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో రెండు బస్సులను ఏర్పాటు చేసామన్నారు. ఈ బస్సులను పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో నిలుపుతామని, మహిళలు తమ మొబైల్స్‌లో దిశా యాప్‌ను బస్సుల్లో ఉండే మహిళా కానిస్టేబుళ్ళుకు చూపి, బస్సులో ఉచితంగా ప్రయాణించ వచ్చునన్నారు. ప్రజలంతా ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ మహిళా దిశా యాప్ డౌన్‌లోడు చేసుకోవాలని, ఆపద సమయాల్లో యాప్‌ను వినియోగించి, పోలీసుల రక్షణ పొందాలన్నారు. డౌన్‌లోడు చేసుకున్న దిశాయాప్‌ను ఎవ్వరూ డిలీట్ చేయవద్దని, అలాచేయడం వలన అత్యవసర సమయాల్లో దిశా యాప్‌ను వినియోగించుకొనే అవకాశాన్ని కోల్పోతామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పా శ్రీవాణి, జిల్లా కలెక్టరు ఎ.సూర్యకుమారి, జిల్లా ఎస్పీ ఎం.దీపిక, మేయరు వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయరు కోలగట్ల శ్రావణి, విజయనగరం డిఎస్పీ పి.అనిల్ కుమార్, దిశ డిఎస్పీ టి.త్రినాథ్, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు,ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు బి.వెంకటరావు, జి.రాంబాబు, ఎన్.శ్రీనివాసరావు, జె.మురళి, సిహెచ్.లక్ష్మణరావు, టిఎస్ మంగవేణి, ఆర్ఐ చిరంజీవి, టివిఆర్‌కే కుమార్, బి.రమణమూర్తి, పలువురు ఎస్ఐలు, మహిళా కానిస్టేబుళ్ళు, మహిళా పోలీసులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంను కలిసేందుకు బాధిత కుటుంబానికి అనుమతి తీసుకోండి

- మంత్రి వేణు,ఎంపీలు బోసు, భరత్, చైర్మన్ రంగన్నలు రాజీనామా చేయాలి
- జిల్లా బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు రాయుడు మోజేష్ బాబు



కాకినాడ : ఈనెల 16న తూర్పుగోదావరి జిల్లాలోని పి.గన్నవరం నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఇటీవల రంగంపేట మండలంలోని సుభద్రంపేట గ్రామంలో బిసి సామాజిక వర్గానికి చెందిన ఏలూరి శ్రీనివాసరావు హత్య గావింపపడ్డారు.వారి కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ సీఎం అనుమతిని జిల్లాకు చెందిన మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోసు, మార్గాని భరత్, రజక కార్పొరేషన్ చైర్మన్ సుగుమంచిపల్లి రంగన్నలు తీసుకోవాలని జిల్లా బిసి ఐక్య సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు రాయుడు మోజేష్ బాబు కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ అగ్రకుల అహంకారుల చేతిలో హత్యకు గురై ఐదు రోజులు కావస్తున్నా ఈ నాయకుల నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ఇదే నిర్లక్ష్య విధానాన్ని కొనసాగిస్తే ఆ నలుగురు నాయకులు బీసీల మద్దతు కోల్పోతారని మోజేష్ బాబుచెప్పారు. హతుని శ్రీనివాస్ కుటుంబంను పరామర్శించేందుకు స్థానిక ఎమ్మెల్యే ఇంత వరకు రాకపోవడాన్ని గమనిస్తే బీసీల పట్ల వారికి ఎటువంటి భావం ఉందో అర్థం అవుతుందని మోజేష్ బాబు పేర్కొన్నారు. ఆ ప్రాంత ఎమ్మెల్యే కూడా అగ్రకులం వారేనన్నారు. బీసీలకు సమస్యలు ఎదురైతే సాటి బీసీ ప్రజాప్రతినిధులతో పాటు ఇతర అగ్రకులాల వారు కూడా పరామర్శకు రారాఅలాగే ఈ హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం కూడా కనిపిస్తుంది అంటూ మోజేష్ బాబు ప్రశ్నించారు. జిల్లాలో బీసీల పట్ల కొందరు అగ్రకుల అహంకారులకు చులకన భావం ఏర్పడుతుందని, అందువల్ల బాధిత కుటుంబ సభ్యులను సీఎం దగ్గరికి వీరు కలిసి తీసుకువెళ్లేందుకు సమయం తీసుకోవాలని మోజెస్ సూచించారు. మృతుని శ్రీనివాస్ కుటుంబాన్ని సీఎం దగ్గరకి తీసుకువెళ్ల లేనిపక్షంలో తాము అసమర్థులు మంటూ వారు నిర్వహిస్తున్న బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా తొలగిపోయి బీసీలకు ఆదర్శంగా నిలవాలని మోజెస్ అభ్యర్థించారు. సీఎం శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేస్తానని బహిరంగ ప్రకటన చెయిస్తేనే బీసీ ప్రజా ప్రతినిధులను సాటి బీసీలకు వారి పట్ల నమ్మకం కలుగుతుందని మోజెస్ సూచించారు.జిల్లాలో బీసీలపై దాడులు జరిగితే ప్రజా ప్రతినిధులు, నాయకులు స్పందించాలని కోరారు. బీసీ సామాజిక వర్గాలు సంఘటి తంగా అగ్ర కుల అహంకారుల అక్రమాలను ఎదుర్కో వాలని మోజెస్ పిలుపునిచ్చారు.

# ప్రయివేట్ పాఠశాలలపై వివక్ష ధోరణి వీడాలి




కాకినాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 16న పాఠశాలల పునఃప్రారంభంపై నిర్ణయాన్ని విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ స్వాగతిస్తుందని, అయితే ప్రభుత్వం నుంచి ఇంతవరకు ప్రైవేట్ పాఠశాలలకు పాఠశాలల పునఃప్రారంభంపై ఎటువంటి లిఖితపూర్వక ఆదేశాలు రాలేదని ఈ ధోరణి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలపై చూపిస్తున్న వివక్షతకు నిదర్శనంగా భావిస్తున్నామని జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు మతుకుమిల్లి శ్రీవిజయ్ అవేదన వ్యక్తంచేశారు. స్థానిక అశోక్ నగర్ పాఠశాలలో శనివారం జరిగిన తూర్పుగోదావరి జిల్లా ప్రైవేట్ స్కూల్స్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మతుకుమిల్లి శ్రీవిజయ్, జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి సురేష్, కాకినాడ సిటీ ప్రెసిడెంట్ జగన్నాథం విజయకుమార్, రూరల్ ప్రెసిడెంట్ పాలిక నరసింహ మూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవిజయ్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభంపై ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చారని, ప్రైవేటు పాఠశాలల విషయంలో కనీసం ఈ తరహా సమాచారం కూడా ఇవ్వకుండా ఉదాసీన వైఖరి అవలంభించడం తగదని శ్రీవిజయ్ అన్నారు.జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం వైద్యశాఖ ఎస్ఓపి ఇచ్చిన మార్గదర్శక సూచనల ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో అంచెలంచెలుగా పాఠశాలల ప్రారంభించారని, దీనికి భిన్నంగా ప్రస్తుత సంవత్సరం జగనన్న విద్యాకానుకలు పంపిణీ చేయాలన్న ఆత్రుతతో నిర్దిష్టమైన సమాచారం,శాస్త్రీయ విధానాల అమలు,ఎటువంటి సలహాలు లేకుండా ప్రభుత్వం హడావుడిగా ఆగష్టు 16న పాఠశాలలను పునఃప్రారంభించడంపై ఏకపక్ష నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రభుత్వ ఇప్పటికైన అకడమిక్ కేలండర్ ప్రకటించి, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు పట్ల సమాన దృక్పథం ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి సురేష్, కాకినాడ సిటీ అధ్యక్షుడు జగన్నాధన్ విజయకుమార్, రూరల్ అధ్యక్షుడు పాలిక నరసింహమూర్తి, కట్టా దేవబాబు,టివిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మైగ్రేన్‌కు చెక్ పెట్టండిలా

మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పుడు అటువంటి మైగ్రేన్ తలనొప్పికి విరుగుడుగా ఆకుప చ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటిని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యు లు చెబుతున్నారు.చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి.వీటన్నింటినీ ఆ వచ్చి న డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లు తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నెట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగి పోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు.

నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో ఒత్తిడికి లోనయ్యేది ఎక్కు వగా ఆడవారేనని సర్వేలు చెబుతున్నాయి. మగవారు కేవలం సంపాదించడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఇం ట్లో చిన్నచిన్న విషయాలన్నింటినీ ఆడవారే దగ్గరుండి మరీ చూసు కోవాల్సివస్తోంది. ఉదయం లేచిన దగ్గరనుంచి పాలబిల్లు, కరెంట్ బిల్లు, ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడం, అవసరం అనుకుంటే బ్యాంకులకు వెళ్లి గోల్డ్ లోన్ తీసుకురావడం వంటి పనులతో పాటు రొటీన్‌గా తెచ్చే కూరగాయలు, ఇంటి సరుకులు ఇవన్నీ ప్లాన్ చేసుకుని తీసుకురావడంలో మహిళలు ప్రధానపాత్ర వహి స్తున్నారు.

మగవారు కేవలం ఒక పదివేలు లేకపోతే 12 వేలు సింపుల్‌గా తమ భార్యల చేతుల్లో పోసేసి చేతులు దులుపు కుం టున్నారు. మళ్లీ ఆ డబ్బులతోనే చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి వీటన్నింటినీ ఆ వచ్చిన డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. మళ్లీ మధ్యలో డబ్బుకోసం చెయ్యిచాచాల్సివస్తే భర్తలు నీకిచ్చిన డబ్బుకు లెక్కచెప్పమంటూ దబాయిస్తుంటారు. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లూ తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నె ట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యు లు చెబుతున్నారు.

ఇప్పుడుఅటువంటి మగ్రేన్‌తలనొప్పికి విరుగు డుగా ఆకుపచ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటి ని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యులు చెబు తున్నారు. మైగ్రేన్ ఉన్నవారు తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నపుడు గ్రీన్ యాపిల్ వాసన పీల్చితే ఉపశమనం లభిస్తుంద ని చికాగోలో జరిపిన పరిశోధనలో తేలింది. మైగ్రేన్ వచ్చినప్పుడు టాబ్లెట్‌కు బదులు గ్రీన్ యాపిల్ వాసన పీల్చిచూడండి తేడా మీకే తెలుస్తుందని నిపుణులంటున్నారు. పెయిన్ కిల్లర్స్‌కు ఇది మంచి ప్రత్యామ్నాయం.

వాసన పడనివారు పీల్చినప్పటికీ ఎటువంటి దుష్ఫలితాలూ ఉండవంటున్నారు.

యాపిల్‌ను జ్యూస్, స్నాక్స్ రూ పంలో తీసుకున్న వారు రిలాక్స్‌డ్ గా , సంతోషంగా ఉంటున్నార ని సర్వేలు చెబుతున్నాయి. సాధారణంగా మన దేశంలో ఎక్కు వగా సిమ్లా యాపిల్స్ ఎక్కువ వాడకంలో ఉంటాయి.




# అందమే ఆరోగ్యం



ఆనందంగా ఉన్న వారు. ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ శక్తి వంతంగా ఉంటారు. సమాజంలో అందరితో కలిసిమెలసి ఉంటారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితిలోనైనా సంతోషంగా ఉండేవారు సమస్యలను సమర్థతతో ఎదుర్కుంటారు. మనం ఎప్పుడూ సంతోషంగా జీవించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి.వాటిని పాటించి నట్లైతే ఆరోగ్యాన్ని పెంపొందించుకుని ఆరోగ్యంగా జీవించవచ్చు

జీవితంలో ఆనందకరమైన సంఘటనలు జరిగినా అలాంటి సందర్భాల్లో పాలుపంచుకున్నా ఎంతో హాయిగా ఉన్నట్టు మనసు ఉరకలు వేస్తున్న ట్టు ఉంటుంది. తక్కువ ఆనందంగా ఉండే వారికంటే ఎక్కువ సంతోషంగా ఉన్నవారే ఆరోగ్యంగా ఉంటారు.జీవితాన్ని హాయిగా ఆనందంగా అనుభవించగలరు. సంతోషంగా ఉండడం వల్ల వారి యొక్క లక్ష్యాలను మరింత శక్తి సామర్ధ్యంతో సాధించుకోగలరు. లక్ష్యసాధనలకు చక్కటి మార్గాలను అనుసరిస్తారు.ఆనందమే ఆరోగ్యానికి మారుపేరు అని నిపుణులు తెలుపుతున్నారు.

మీరు ఇతరుల కంటే ఐదు సంవత్సరాల నుండి తొమ్మిది సంవత్సరాలు ఎక్కువగా బతుకుతారు. ఎందుకంటే వీరు అంత ఆరోగ్యంగా ఉంటారు. త్వరగా జబ్బుపడే అవకాశం ఉండదు. రోగనిరోధకశక్తి వ్యవస్థలు ఆరోగ్యంగా ఉంటాయి.ఎటువంటి ఇన్‌ఫెక్షన్‌కైనా తట్టుకునే శక్తి సొంతం చేసుకుంటారు.ఎప్పుడూ అన్ని వేళలా సంతోషంగా ఉండేవారి శరీరంలో ఎండార్ఫిన్స్ బాగా విడుదలై సంతోషాన్ని ఉద్దీపనం చేస్తాయి. దాని ద్వారా ఆరోగ్యం వృద్ధి చెందుతుంది.సంతోషంగా ఉంటే ఎండార్ఫిన్ అధికంగా విడుదలై ఉత్తేజవంతమైన జీవితాన్ని గడపగలుగుతారని నిపుణులు చెబుతున్నారు.

ఆనందంగా ఉండడం వలన ఒత్తిడి తగ్గుతుంది, ఆరోగ్యం అధికమవుతుంది. ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెరుగుతాయి. మార్పును త్వరగా స్వీకరిస్తారు. అలసట తగ్గుతుంది. క్లిష్ట సమయాలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.ప్రేరణ శక్తి అధికమౌవుతుంది. గాఢ నిద్ర పడుతుంది.

సంతోషానికై. అధిక సంతోషం మెరుగైన ఆరోగ్యం కోసం ఎండార్ఫిన్స్ విడుదలను పెంచడం, నియంత్రించడానికి ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. జీవితంలో మనకు ఆనందాన్ని, హాస్యాన్ని కలిగించి హాయిగా నవ్వించి ఉత్తేజపరచగల కొన్ని అంశాలను మనం ఎంచుకోవాలి.మీకు ఇష్టమైన జాబితా ఒకటి రాసుకోండి . అది స్నేహితులతో కలిసి పార్కులకు వెళ్ళాలని దేవాలయాలకు వెళ్ళాలని సినిమాలకు వెళ్ళాలని లేదా ఇంట్లో కూర్చుని స్నేహితుల తో ఆటలాడుకోవాలని, చిన్నప్పుడు జరిగిన చిలిపిపనులు అప్పటి జ్ఞాపకాలను. నెమరు వేసుకుంటూ కబు ర్లు చెప్పుకోవాలని, వారితో కలిసి భోజనం చేస్తూ గడపాలని. ఇలా పలురకాలుగా అనుకుంటారు.ఇలా ఎవరికి ఇష్టమె%న వాటిని వారు ఎంచుకోవచ్చు.

ప్రదేశాల జాబితా... మీరు ముందుగా ఒక పేపరు తీసుకుని మీరు చూడాలనుకున్న స్థలాలు ప్రదేశాలు పర్వతాలు ఎమైనా కావచ్చు. వాటిని ఒక జాబితాగా ఏర్పాటు చేసుకోండి. మీకు సంతోషాన్ని కలిగించే స్థలా లు, మీరు చూడాలనుకున్నవి, చూసినవి, ఇంతవరకూ చూడనివి గుర్తించాలి.

మీరు చూడాలనుకున్నవి నగరం లేదా సము ద్రం, నది, సరస్సు, పుణ్యక్షేత్రాలు, లేదా ప్రసిద్ధిచెందిన కార్యాలయాలు విశ్రాంతి కార్యాలయాలు, మీరు చిన్నప్పు డు పెరిగిన ప్రదేశం, మీకు ఎంతో ఇష్టమైన పంటపొలా లు ఇలా మీకు మరేవైనా గానీ సంతోషాన్ని కలిగించేవి కావాలి.

మధుర జ్ఞాపకాలు...మరిచిపోలేని మీ మధురమైన అనుభవాలు, స్కూల్లో చదువుతున్నరోజుల్లో మీరు చేసిన అల్లరిపనులు తోటి స్నేహితులతో కలిసి క్లాస్‌కి వెళ్లకుండా మామిడ తోటకు వెళ్ళి తోటమాలికి తెలియకుండా కాయలు కోయడం, ఆ తోటలో ఆటలాడుకోవడం, డిగ్రీ పూర్తిచేసిన కాలేజీ రోజుల్లో స్నేహితులతో కలిసి సినిమాల కు వెళ్ళడం, ప్రేమలో పడడం, మీ స్నేహితులు గానీ మీకు ఇష్ట మైన టీచ ర్‌గానీ మీ తల్లిదండ్రు లుగానీ మీ కోసం ఏవైనా బహుమతు లు కొనిచ్చినప్పుడు మీకు ఆనందం కలిగిన అనుభవాన్ని...ఇలా గుర్తుకుతెచ్చుకొని సరదాగా మాట్లాడుకోవచ్చు. ఇష్టమైన వారు ఇచ్చిన బహుమతులను వారికి గుర్తుగా వాటిని జాగ్రత్తగా దాచుకోవడం అవి చూసినప్పుడు ఆనందాన్ని సైతం పొందవచ్చు.

నచ్చిన పనులు... మీకు నచ్చిన చెట్లు, పుష్పం వాటినుంచి వచ్చే సువాసన సుగంధ ద్రవ్య పరిమళం, వర్షం పడుతున్నప్పుడు వచ్చే వాసన, పండ్లరుచి చాక్లెట్ రుచి, లేదా వైన్, సూర్యాస్తమయం రంగు, నీలి ఆకాశంలో ఎగురుతున్న పక్షులు, అప్పుడే విరబూసిన పండు వెన్నెలలో కూర్చోవడం, సాయంత్రం వేళ చల్లగా వీచే గాలిలో పచ్చని చెట్ల మధ్య ఉయ్యాల ఊగడం, మంచి దుస్తుల రంగులు ఇలా ఏవైనా కావచ్చు. పక్షుల కిలకిలారావాలు, మనం పెంచుకున్న చిలకమ్మ పలుకులు, మీ ఇంట్లో మీతో ఉండే పెంపుడు జం తువులు, మీ చుట్టూ తిరుగుతూ మీపట్ల ఎంతో ప్రేమతో ఉన్న నేస్తాలు, సముద్ర ఘోష, లేదా ఇష్టమైన రాక్ సంగీతం, సంప్రదాయ సంగీతం ఏదైనా కావచ్చు. మీ మనసుకు సంతోషాన్ని, హాయిని గొలిపే అనుభూతిఅంశాల జాబితాను మీరు సిద్ధం చేసుకోండి.

మీకు కావల్సిన ఎండార్ఫిన్స్, ఆనం దం కలిగించే హార్మోన్లు వీటివల్ల విడుదలవుతాయి.ఇంకా మీకు ఆనందాన్ని కలిగించే అంశాలు ఉన్నా కూడా చేర్చుకోవచ్చు. ప్రతి రోజూ మీరు నిర్వహించదగిన కార్యక్రమాలు, మీ ఇంట్లో లేదా ఎక్కడె%నా మీకు నచ్చిన బొమ్మలు,మీకు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మీ పెదాలపై చిరునవ్వు చిందించి, హృదయం పులకింపచేసే సంఘటనలు, మీకు నచ్చిన సంగీతం వినాలన్న పాటలు పాడలంటే వెంటనే పాడేయండి... కథలు, కవిత్వాలు, పుస్తకాలు చదవాలంటే చదవండి. వాటిని ఎట్టి పరిస్థితిలో ఆపకండి. ఎందుకంటే మీకు నచ్చిన, ఇష్టమైన కార్యక్రమాలు ఏవి చేసినా మీలో ఎండార్ఫిన్స్ విడుదలై అవి సంతో షాన్ని ఆధికం చేస్తాయి.

ఇలా ఆచరించండి...అప్పుడప్పుడూ చేయదగిన, చేయాలనుకునే జాబితాలో వాటిని అచరించడానికి అవకాశం కల్పించుకోవాలి. సెలవు రోజులలో పిల్లలతో కలిసి ఎక్కడికైనా వెళ్ళడం. నచ్చిన ప్రదేశాలు పర్వతాలు ఎక్కడం, సంస్కృతిక కార్యక్రమాలు చూడండి. దూరంగా ఉన్న స్నేహితులను కలవడం.వారానికి ఒకసారి బయట కి వెళ్ళి మీకు ఇష్టమైన వాటిని తినడం మీ ఇంట్లో వాళ్ళకు తీసుకొచ్చి ఇవ్వడం, మొక్కలు పెంచడం, అలా ఆరుబయట తిరగడంలాంటివి చేయాలి.ఏమీ చేయకపోవడం కన్నా అప్పుడప్పుడు ఆచరించడం మంచిదే కదా! మనకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళినప్పుడు అక్కడి నుండి కొన్ని వస్తువులను తీసుకొస్తూంటాం కదా! వాటిని మీరు ఇళ్ళల్లో దాచుకోవడం లేదా అలంకరిం చుకోవడం చేస్తుంటాము.

రంగు, రుచి, వాసన దృశ్యం, స్పర్శ లాంటి అంతర్భాగాల అమరిక నేరుగా ఎండార్ఫిన్స్ విడుదలను నియంత్రించే మెదడులోని కేంద్రాన్ని తాకుతాయి. అంటే రంగులు సైతం ప్రభావం చూపుతాయి.

## పూలు సువాసనలకే కాదు...
# ఆరోగ్యాన్నీ ఇస్తాయి



పూలు కళ్లకు అందంగా కనిపిస్తాయి. పూలను చూస్తుంటే ఏదో తెలియని ఆనందం, ప్రశాంతత కలుగుతుంది. ఒక్కొక్క పూవుది ఒక్కో సువాసన. పూల రంగు, సువాసనల ప్రభావం మనిషి మీద ఉంటుంది. ఈ పూల రేకులతో, మొక్కలలోని హార్మోన్లు ఉంటాయి. ఇవి మనిషికి మేలు చేసేవి. అందుకే ఔషధాల తయారీలో పూలను వాడుతారు. గులాబీ పూలు మనిషి మూడ్‌ను మారుస్తాయి. ఎంతో విచారంలో ఉన్న వారికి గులాబీలు అందించినట్లయితే వారి మనసులో ఆనందం మొదలవుతుంది. గులాబీల నుండి తీసిన రసాయనాలు మానవ కాలేయం, పిత్తాశయాల పనితీరును మెరుగుపరుస్తాయి.

మేరీగోల్డ్ పూలు యాంటీసెప్టిక్‌గా పనిచేస్తాయి. గాయాలకు రాసే ఆయింట్‌మెంట్లలో ఈ పూలు ఉపయోగిస్తారు. చమేలీ పుష్పాలు పేగు పనితీరును ఎంతగానో మెరుగుపరుస్తాయి. రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. కడుపునొప్పి, నోటిలో నంజు పొక్కు నుండి ఉపశమనం కలిగిస్తుంది. డాంజిలియన్ పూలు రక్తలేమి, కామెర్ల చికిత్సలో వాడుతున్నారు.

## సాధారణ శ్వాసకు ప్రాణాయామానికి తేడా ఏంటి..?

ప్రాణాయామానికి సాధారణ శ్వాసకు తేడాలున్నాయి. సాధారణ శ్వాసలో తక్కువ మోతాదులో ఆక్సిజన్ తీసుకుని, తక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదలడం జరుగుతుంది. అదే ప్రాణాయామం విషయానికి వస్తే ఎక్కువ మోతాదులో ఆక్సిజన్ పీల్చుకుని ఎక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదులుతాం. సాధారణ శ్వాసక్రియలో శ్వాస తీసుకోవడం వేగంగా జరుగుతుంది. నిమిషానికి పన్నెండు నుంచి పదిహేను వరకూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి. అదే ప్రాణాయామంలో శ్వాసక్రియ నిదానంగా జరుగుతుంది. నిమిషానికి ఐదు నుంచి 8 ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి.సాధారణ శ్వాసపై మనకు అదుపు ఉండదు. అది అప్రయత్నంగా జరిగిపోతూ ఉంటుంది. అయితే ప్రాణాయామంలో శ్వాస మీద ప్రత్యేక ధ్యాస ఉంటుంది. ప్రతి మార్పును గమనిస్తూ ఉంటాం. సాధారణ శ్వాస తీసుకునేందుకు ఎటువంటి నిబంధనలు ఉండవు. అదే ప్రాణాయామం చేయడానికి పూరక, కుంభక, రేచక, శూన్యక నియమాలను పాటించడం జరుగుతుంది. సాధారణ శ్వాసలో చింతలూ, చికాకులూ మనల్ని వదిలిపెట్టవు. అదే ప్రాణాయామం విషయానికి వచ్చేసరికి మనలో ఆందోళనలు తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. శరీరక, మానసిక సమస్యలు క్రమంగా దూరమవుతాయి.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్బూజా పండు'

- పావుకప్పు ఖర్బూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది.
- ఖర్బూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్టు తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి శ్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది.
- ఖర్బూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.

## అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో తెలుసా!

మొక్కల్లో అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో ఎంతమందికి తెలుసు? వాటర్ హయసింత్ అనే నీటిమొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఇది దక్షిణ అమెరికా ప్రాంతానికి చెందినదైనా ఇంచుమించు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. దీనికి గంట ఆకారంలో ఉండే పువ్వులు పూస్తాయి. అందుకే మొదట్లో దీనిని ఇతర ప్రాంతాల వారు కూడా పెంచడానికి ఇష్టపడ్డారని భావిస్తున్నారు. ఈ మొక్కలు చాలా త్వరగా పెరగడంవల్ల వీటి సంఖ్య రెండు వారాల్లోనే రెట్టింపవుతుంది. సరస్సులో వీటి పెరుగుదల పడవ ప్రయాణాలకి, చేపలు పట్టడానికి అడ్డంకిగా మారుతుంది. ఈ మొక్కల వల్ల దోమలకు మంచి నివాసం దొరికి వాటి సంఖ్యతోపాటు వ్యాధులు కూడా పెరుగుతాయి. అందువల్ల వీటిని కలుపు మొక్కలుగా భావించి వీటి నిర్మూలనకి ప్రయత్నిస్తుంటారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పైలట్లు ఈ మొక్కలతో నిండి ఉన్న చెరువులను పొలాలుగా భావించేవారట. దానితో యుద్ధ విమానాలను అక్కడ దించడానికి ప్రయత్నించడంతో అవి కూలిపోయేవట. అందుకే వాటిని జపాన్ జబారా అంటారు.



## వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మమ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

# నడుము నొప్పి అపోహలు

మనలో చాలామంది ఎప్పుడో ఒకప్పుడు నడుము నొప్పి బాధను అనుభవించినవారే. ప్రతి 10 మందిలో కనీసం 8 మంది ఏదో సమయంలో దీని బారినపడుతున్నట్టు అంచనా. ఈ నడుము నొప్పిపై అపోహలూ ఎక్కువే. వ్యాయామం చేస్తేనో, బరువులు ఎత్తితేనో నడుము నొప్పి వస్తుందని ఎంతోమంది అనుకుంటూ ఉంటారు. ఇది వస్తే పూర్తిగా మంచంపై విశ్రాంతి తీసుకోవాల్సిందేనని భావిస్తుంటారు. అసలు ఇలాంటి అపోహల్లో నిజమెంతో తెలుసుకుందామా...

**ఎప్పుడూ నిటారుగానే కూచోవాలి:**

ముందుకు వంగి కూచోవటం వల్ల వెన్నెముకకు హాని కలుగుతుందన్నది నిజమే. కానీ పూర్తి నిటారుగా, చాలాసేపు అలాగే కూచున్నా వెన్నెముక త్వరగా అలసిపోతుంది. కాబట్టి ఎక్కువ సమయం కూచోవాల్సి వస్తే.. కుర్చీ వెనక భాగానికి వెన్ను ఆనించి, కొద్దిగా ముందుకు వంగి కూచోవాలి. కాళ్లు నేలను తాకుతుండేలా చూసుకోవాలి. ఎప్పుడూ కూచునే ఉండకుండా.. గంటకోసారి లేచి కాస్త అటూఇటూ నడవటం.. ఫోనులో మాట్లాడటం వంటి పనులను నిలబడే చేస్తుండటం మంచిది.

**మరీ బరువైన వస్తువులను ఎత్తరాదు:**

ఎవరికైనా శక్తికి మించిన బరువులను ఎత్తటం శ్రేయస్కరం కాదు. అయితే నడుమునొప్పి విషయంలో ఎంత బరువు ఎత్తుతున్నామన్న దానికన్నా ఎలా పైకి లేపుతున్నామన్నదే కీలకం. ఆయా వస్తువులను దూరం నుంచి వంగి ఎత్తటం కాకుండా.. వాటికి దగ్గరగా వచ్చి మోకాళ్ల మీద కూర్చుని పైకెత్తాలి. వెన్ను నిటారుగా ఉండేలా, శరీరం బరువు కాళ్లపై సమంగా పడేలా చూసుకోవాలి. ఈ సమయంలో శరీరం పక్కలకు తిరిగినా, వంగినా వెన్నెముకను దెబ్బతీస్తుంది.

**పూర్తి విశ్రాంతి తీసుకోవటమే మంచి చికిత్స :**

చిన్న చిన్న గాయాలు, బెణుకుల వంటి కారణంగా హఠాత్తుగా నొప్పి వస్తే విశ్రాంతి తీసుకోవటం మంచిదే. అయితే పూర్తిగా మంచం మీదే పడుకోవాలనేది మాత్రం అపోహ. ఒకట్రెండు రోజులు కదలకుండా పూర్తిగా మంచం మీదే ఉండిపోతే నడుము నొప్పి మరింత ఎక్కువ అవుతుంది.

**గాయాల వల్లనే నొప్పి కలుగుతుంది :**

ఒక్క గాయాలే కాదు.. వయసుతో పాటు వచ్చే వెన్నుపూసల అరుగుదల, రకరకాల కండరాల సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు, జన్యుపరమైన కారణాల వంటివి కూడా నడుము నొప్పికి కారణమవుతాయి.

**బక్క పలుచని వారికి నొప్పి రాదు :**

బరువు ఎక్కువ ఉన్న వారికి నడుమునొప్పి బాధలు ఎక్కువన్న మాట నిజమేగానీ అలాగని బక్కగా ఉండే వారికి నడుము నొప్పి రాదనుకోవటానికి లేదు. నడుము నొప్పి ఎవరికైనా రావొచ్చు. నిజానికి ఆహారం సరిగా తీసుకోకుండా చాలా సన్నగా ఉండేవారికి ఎముక క్షీణత ముప్పు ఎక్కువే. ఇలాంటి వారికి నొప్పులే కాదు, వెన్నెముక విరిగే ప్రమాదమూ ఉంటుంది.

**వ్యాయామం వెన్నెముకకు హాని చేస్తుంది :**

ఇది చాలా పెద్ద అపోహ. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే వెన్నునొప్పి రాకుండా నివారించుకునే వీలుంది. తీవ్ర గాయాల కారణంగా వెన్నునొప్పితో బాధపడుతున్నవారికి వెద్యులు ప్రత్యేక వ్యాయామాలు సూచిస్తారు. ఇక నొప్పి తగ్గిన తర్వాత తగు వ్యాయామాలు చేయటం ద్వారా మున్ముందు మళ్లీ నడుము నొప్పి బారినపడకుండా చూసుకోవచ్చు.

**నిర్లక్ష్యానికి మూల్యమెక్కువ**

నడుము యాంజెనాకు సరైన చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేస్తే.. పురుషాంగానికి రక్తప్రసరణ మందగించి, సామర్థ్య సమస్యలు తలెత్తవచ్చు. రెండో సమస్య- పాదాలకు రక్తప్రసరణ తగ్గిపోవటం. దీనివల్ల పాదాల్లో తీవ్రమైన నొప్పితోపాటు కండ నల్లబారటం, గ్యాంగ్రీన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. సెక్సు సామర్థ్యాన్ని పదిలపరచుకోవటానికీ, పాదాల్ని పరిరక్షించుకోవటానికి మధుమేహులు నడుము యాంజెనా విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిందే.

**పెయిన్ కిల్లర్లు వద్దు:**

నడుము నొప్పితో బాధపడేవారు.. తరచూ డాక్టర్లను మార్చేస్తుంటారు. దీనితో వారు వాడే నొప్పినివారిణ మాత్రల (పెయిన్ కిల్లర్లు) బ్రాండ్లు కూడా ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి.

## అప్పన్న సేవలో మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి వారి సేవలో వైఎస్ఆర్సీపీ మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి సేవించి తరించారు శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి సింహాచలం చేరుకున్న ఆమె మెట్ల మార్గం గుండా మెట్లకు పసుపు కుంకుమ పెడుతూ సింహగిరి కి చేరుకున్నారు వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు బేడా మండపం లో వైదికులు వేధ ఆశీర్వచనం పలుకగా అధికారులు స్వామి వారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు ఆమెతోపాటు విజయభాను బ్యూరోచీఫ్ సనపల చినబాబు రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ర్యదర్శి నంబాల రాజేష్ కుమార్ పలాసవైకాపాసీనియర్ నాయకులు గౌరీ త్యాడి స్వామివారిని దర్శించుకున్నారు.



## స్వీయ రక్షణ పద్ధతులతో వైరస్‌ల వ్యాప్తికి అడ్డుకట్ట

### గీతం 41వ వ్యవస్థాపక దినోత్సవంలో ఎయిమ్స్ డైరెక్టర్



సాగర్‌నగర్ : గతంలో ఎప్పుడు లేనంతగా అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన కోవిడ్-19 మహ్మమారి పూర్తిగా అంతం కాలేదని, భవిష్యత్తులో ఈ తరహ వైరస్‌లు మరికొన్ని మానవాళిని చుట్టుముట్టే అవకాశం ఉందని వీటి వ్యాప్తికి అడ్డుకట్ట పడాలంటే మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం, టీకా వేయించుకోవడం వంటి స్వీయ రక్షణ పద్ధతులను ప్రతి ఒక్కరు అనుసరించాలని ప్రఖ్యాత ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా పేర్కొన్నారు. గీతం 41వ వ్యస్థాపక దినోత్సవంలో శనివారం గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ చేతులు మీదుగా గీతం ఫౌండేషన్ అవార్డును అందుకున్న డాక్టర్ రణదీప్ గులేరియా ప్రత్యేక ప్రసంగం చేశారు. దేశంలో ఇప్పటి వరకు 15 శాతం మందికి పైగా జనాభాకు టీకా పూర్తిఅయిందని వెల్లడించారు.ప్రతి ఒక్కరింకి టీకా వేసేంత వరకు కరోనా వైరస్ పూర్తిగా అంతరించినట్లు భావించరాదన్నారు. టీకాలపై అపోహలు వీడాలని సూచించారు. కోవిడ్ వంటి మహమ్మారి మళ్ళీ ఎదురైనా సమర్ధంగా తిప్పి కొట్టేలా ముందు నుంచి సంసిద్ధత అవసరమన్నారు. వైరస్‌లపై ఎయిమ్స్ ఆధ్యర్యంలో ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీచేస్తున్నామని అలాగే ప్రత్యేక పరిశోధనలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో గీతం ఆస్పత్రి అందింన సేవలను అభినందించారు.

కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.గంగాధరరావు, గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన పనులు పూర్తిచేయాలి

### ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : జివియంసి భీమిలీ జోన్ కు సంబంధించి 1,2,3,4 వార్డుల్లోని అభివృద్ధి పనులపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. అన్ని వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి, మంచినీరు, శానిటేషన్ పనుల తీరును అధికారులను సమీక్షలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వార్డుల్లో ఎలక్ట్రిసిటీ పనులపై సమీక్షించారు. పవర్ కట్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని.పాడైన కరెంట్ స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. 11 కోట్లతో భీమిలీ 4వ వార్డులో పైపు లైన్లు ఏర్పాటు చేసి రెండు నెలల్లో స్వచ్ఛమైన మంచినీరు ఇంటింటికీ అందిస్తామని అన్నారు. 75 లక్షలతో నిర్మిస్తున్న లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి రోడ్డును త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.సచివాలయాల్లో పనితీరుపై మంత్రి ఆరా తీశారు. నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన పనులు పూర్తిచేయాలని అన్నారు. తాను స్వయంగా సచివాలయాలను సందర్శించి ఉద్యోగుల పని తీరును పరిశీలిస్తానని తెలిపారు. ప్రజల నుంచి వ్యవస్థ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలిసుకుంటానని మంత్రి అన్నారు.సాక్షాత్తు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు సచివాలయాల పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. మొత్తం నాలుగు వార్డులోని పనులు ఎటువంటి జాప్యానికి తావులేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో మొత్తం నాలుగు వార్డుల్లో కూడా కరోనా వాక్సినేషన్ జరుగుతున్న తీరు, వ్యాక్సిన్ నిల్వల పై మంత్రి ఆరా తీశారు. వ్యాక్సిన్ కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఎమ్మార్వో వెంకట ఈశ్వర రావు, ఎలక్ట్రిసిటీ ఈఈ, ఏసీపీ అరుణవల్లి, సానిటరీ ఇన్ స్పెక్టర్ మహాలక్ష్మీ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనంతా గ్రాఫిక్స్‌తో మాయ



పి.గన్నవరం: పేద విద్యార్థులు అందరికీ మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏటా విద్యారంగానికి రూ.30 వేల కోట్లు కేటాయి స్తున్నారని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు. నాడు నేడు మొదటి విడత కార్యక్రమంలో రూ.3,600 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 15,715 పాఠశాలల రూపురేఖలను మార్చివేశామని వివరించారు. పి గన్నవరం ఉన్నత పాఠశాల నుంచి సీఎం జగన్ ప్రజలకు అంకితం చేయనున్నారని ప్రకటిం చారు. ఈనెల 16వ తేదీన సీఎం జగన్ తూర్పుగోదావరి జిల్లా పి. గన్నవరంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక హైస్కూల్‌లో శనివారం అభివృద్ధి పనులు, సభ ప్రాంగణాన్ని మంత్రి సురేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం గ్రాఫిక్స్‌తో మాయ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చి కార్పొరేట్ కబంధ హస్తాలు అందించిందని ఆరోపించారు.

ఇక రెండో విడతగా రూ.4,800 కోట్ల వ్యయంతో మరో 16 వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. జగనన్న విద్యా కానుక కార్యక్రమం కింద గతేడాది రూ. 650 కోట్లతో 42 లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్స్ అందించినట్లు గుర్తుచేశారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోవడంతో కొత్తగా ఆరు లక్షల మంది విద్యార్థులు చేరారని పేర్కొన్నారు. వారందరికీ రూ.800 కోట్ల విలువైన జగనన్న కిట్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

## సీబీఐ జాబితాలో మరికొందరు అనుమానితులు

హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ విచారణ 69వ రోజు కొనసాగుతోంది. కడప, పులివెందుల ప్రాంతాల్లో రెండు సీబీఐ బృందాలు అనుమానితులను విచారిస్తున్నాయి. పులివెందుల అతిథిగృహంలో సీబీఐ విచారణకు నలుగురు అనుమానితులు హాజరయ్యారు. తుమ్మలపల్లి కర్మాగారంలో పనిచేసే ఉద్యోగి ఉదయ్ కుమార్‌రెడ్డితో పాటు ఆయన తండ్రి ప్రకాశ్‌రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించారు. ఉదయ్ కుమార్‌రెడ్డి ఎంపీ అవినాష్‌రెడ్డికి సన్నిహితుడు కాగా ప్రకాష్‌రెడ్డి ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రిలో పనిచేసే కాంపౌండర్. వీరితో పాటు ఉదయ్ కుమార్‌రెడ్డి ఇంటి పక్కన ఉంటున్న బాబురెడ్డి దంపతులను కూడా ఇవే విషయాల గురించి సీబీఐ అధికారులు అడిగినట్టు తెలుస్తోంది. కడప కేంద్రగారం అతిథిగృహంలో మరో సీబీఐ బృందం ఇద్దరు అనుమానితులను విచారిస్తున్నారు. సీబీఐ కస్టడీలో ఉన్న సునీల్ యాదవ్‌తో పాటు అతని సమీప బంధువు భరత్‌కుమార్ యాదవ్‌ను ప్రశ్నిస్తున్నారు. భద్రత కల్పించాలని వివేకా కుమార్తె సునీత ఎస్పీకి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పులివెందలలోని వివేకా ఇంటి వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

## కరోనాతో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు శాశ్వత మేలు

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ మంజూరు
- ఐజేయూ అధ్యక్షుడి వైఖరి సమంజసం కాదు
- రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్



అమరావతి: కరోనాతో చనిపోయిన జర్న లిస్టుల కుటుంబాలకు శాశ్వత మేలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ చెప్పారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు చాలా మంది కరోనాతో చనిపోయారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండోదశ వైరస్ విజృంభణలో ఎక్కువమంది జర్న లిస్టులు మృతిచెందారని తెలిపారు. వీరి కుటుం బాలకు శాశ్వత మేలు కల్పించడానికి ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు తెలిపారు. ఆయన శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. కరోనాతో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థికసాయం అందించాలని తొలుత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే ఈ సాయం ఆ కుటుంబాలకు పూర్తిస్థాయిలో భరోసా ఇవ్వలేదని భావించి శాశ్వత మేలు చేయాలని ఆలోచిస్తోందని చెప్పారు.

జర్నలిస్టుల పట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలినుంచి సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేసిన తొలిరోజు సంతకం చేసిన కొద్ది ఫైళ్లలో జర్నలిస్టుల హెల్త్‌స్కీమ్ ఫైలు ఒకటని గుర్తుచేశారు. ఐజేయూ అధ్యక్షుడు ఇటీవల మాట్లాడుతూ ఏపీలో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని, దీనిపై ప్రశ్నించాలంటూ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నించడం సమంజ సం కాదన్నారు. ఈ నెల 17న ఏపీయూడబ్ల్యూజే ఆ విర్భావ దినోత్సవాన్ని సా వధాన దినోత్సవంగా జరు పుకోవడానికి పిలుపునివ్వడాన్ని తప్పుబట్టారు.

**యాజమాన్యాలను ఎందుకు ప్రశ్నించరు?**

రూ.కోట్లు ఆర్జిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కనీస వేతనాలివ్వని యాజమాన్యాల ను యూనియన్ నాయకులు ఎందుకు ప్రశ్నించరని అమర్ దుయ్యబట్టారు. ఏపీడబ్ల్యూ జర్నలిస్టుల సంక్షేమానికి అనేక రాయితీలు ఇస్తున్న ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం యూనియన్ నాయకులకు తగదన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ జర్నలిస్టులపై దాడులు జరిగాయో ఆధారాలతో ని రూపించాలని డిమాండ్ చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని విధా లుగా ఆదుకుందని వైద్యశాఖ మంత్రి ఆళ్ల నానిని కలిసి జర్నలిస్టు యూనియన్ నాయకులు కృతజ్ఞత లు తెలిపారని, ప్రస్తుతం వారే ప్రభుత్వంపై బురద జల్లే చర్యలకు దిగుతుండటం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

**ఇళ్ల స్థలాల కేటాయింపు పరిశీలనలో ఉంది**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడిటేషన్ మంజూరు చేస్తుందని చెప్పారు. అక్రిడిటేషన్‌లు ఇవ్వడంలో ఆలస్యమైందని విమర్శించే వారు దాని వెనుక వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అక్రిడిటేషన్ విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు సమాచారశాఖ మంత్రి పేర్ని నాని కృషి చేస్తున్నారని తెలిపారు. చిన్న పత్రికలకు జీఎస్టీ మినహాయింపు, అక్రిడిటేషన్ కమిటీల్లో యూనియన్‌లకు ప్రాతినిథ్యం అంశాలు సమాచారశాఖ దృష్టిలో ఉన్నాయన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు.

**సగర్వదినంగా జరుపుకోవాలి: యూనియన్ల నేతలు**

రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపడుతుందో తెలియజేస్తూ ఏపీ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్ను శ్రీనివాస్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యాలరావు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల యూనియన్ నాయకులు శుక్రవారం ఓ ప్రకట నలో తెలిపారు. ఈ 17న ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని జర్నలిస్టులు సావధాన దినంగా కాకుండా సగర్వ దినంగా జరుపుకోవా లని పిలుపునిచ్చారు. కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు శాశ్వత మేలు కలి గించేదిశగా ప్రభుత్వం ఆలోచించడం హర్షణీయ మని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ ఉన్నతమైన ఆలోచన విధానంతో ఉన్నారని, జర్నలిస్టులకు త్వరలోనే తీపి కబురు అందిస్తామని అమర్ హామీ ఇచ్చారని తెలిపారు.

## మూడో డోసు టీకాకు ఓకే అన్న అగ్రరాజ్యం

వాషింగ్టన్: కరోనా మూడోదశ వ్యాప్తి సహా బలహీన రోగనిరోధకశక్తిని దృష్టిలో ఉంచుకొని అగ్రరాజ్యం అమెరికా కొవిడ్ మూడో డోసు టీకాకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు అమెరికన్లు రెండు డోసుల తర్వాత మరో టీకా తీసుకునేందుకు అనుమతిస్తూ అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం (సీడీసీ) ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో కొవిడ్ ముప్పు అధికంగా ఉన్న వారితో పాటు.. సాధారణ ప్రజలకు సైతం వైరస్ నుంచి రెట్టింపు రక్షణ లభించనుందని సీడీసీ డైరెక్టర్ రొచెల్లె వాలెన్‌స్కీ పేర్కొన్నారు. అమెరికాలో ప్రస్తుతం ఫైజర్, మోడెర్నా టీకాలు అందిస్తున్నారు.

అవయవ మార్పిడి జరిగిన వారు, ఇతర కారణాలతో బలహీనంగా ఉన్నవారు మూడో డోసు వెంటనే తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇందుకు వైద్యుల ప్రిస్క్రిప్షన్ కానీ, అధికారిక ధ్రువీకరణ కానీ అవసరంలేదని సీడీసీ అధికారి డా.అమందా కోన్ స్పష్టం చేశారు. మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అంటువ్యాధుల నిపుణుడు డాక్టర్ డేవిడ్ బౌల్‌వేర్ సీడీసీ నిర్ణయానికి నిర్ణయానికి మద్దతు తెలిపారు. రెండు డోసులు వేసుకున్నవారిలో చాలా చాలామందికి రోగనిరోధకశక్తి లేదని.. అలాంటి వారికి మూడో డోసు ఇవ్వడం ఉపయుక్తమని పేర్కొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com